

విద్యార్థులతో మాట్లాడుతున్న గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆశ

వంద రోజుల ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు

- గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆశ

పెదపాడు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి):పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేందుకు డిసెంబరు ఐదో తేదీ నుంచి 100 రోజుల ప్రణాళికను చక్కగా వినియోగించుకుంటే 550 పైగా మార్కులు సాధించగలుగుతారని గవర్న మెంట్ ఎగ్జామినేషన్స్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆశ తెలిపారు. అప్పనవీడు జ్యోతి హైస్కూల్, కలపర్రు, వట్లూరులోని ప్రభుత్వ హైస్కూళ్లలోని పరీక్షా కేంద్రాలను గురువారం సందర్శించారు. ఆయా ఎగ్జామ్స్ సెంటర్లలో మౌలిక వసతులపై ఆరా తీశారు. ఎంఈవో నబ్బితి నరసింహామూర్తి హెచ్ఎంలు భీమయ్య, ఆదిలక్ష్మి, మంజుల పాల్గొన్నారు.

డీఈవో, ఏపీసీలకు సమగ్రశిక్ష ఉద్యోగుల ధర్నా నోటీసులు

ఏలూరు అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సమగ్రశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల హెచ్ఆర్ పాలసీ, ఎంటీఎస్ వేతనాల పెంపునకు ఈనెల 24న ఏలూరు కలెక్టరేట్ వద్ద, డిసెంబరు 10న రాష్ట్ర ఎస్పీడీ కార్యాలయం వద్ద చేపట్టనున్న ఆందోళన నోటీసులను గురువారం డీఈవో వెంకటలక్ష్మమ్మ, ఎస్ఎస్ఏ ఏపీసీ పంకజ్‌కుమార్‌లకు అందజేసినట్టు పార్ట్ టైం ఉద్యోగుల సంఘం నాయకులు వి.శ్రీనివాసరావు, వినోద్‌కుమార్, రాజ్యలక్ష్మి, మణికంఠ తెలిపారు. ఈ రెండు ధర్నాల్లో పాల్గొనేందుకు సామూహిక సాధారణ సెలవు ఇవ్వాలని అభ్యర్థించారు.

బీరప్పగుడి భూములు పరిశీలన

లింగపాలెం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కొణిజర్లలో ఆక్రమణకు గురైన బీరప్పస్వామి దేవాలయ భూములను నూజివీడు సబ్‌కలెక్టర్ బి.వినూత్న గురువారం పరిశీలించారు. గతంలో 1.75 ఎకరాలను తమ పూర్వీకులు బీరప్పదేవునికి నైవేద్యాల నిమిత్తం ఇచ్చారని కాని గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించారని గ్రామానికి చెందిన కొందరు ఫిర్యాదు చేయడంతో సబ్‌కలెక్టర్ భూములను పరిశీలించారు.



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

24న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాక

- సుందరగిరిపై అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ద్వారకాతిరుమల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఐఎస్ జగన్నాథపురంలోని సుందరగిరిపై కొలువుతీరిన లక్ష్మీనారసింహుని ఆలయంలో జరిగే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఈనెల 24న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రానున్నారు. ఈమేరకు ఆయన పర్యటన ఏర్పాట్లను, హెలీప్యాడ్‌కు అనువైన ప్రదేశాన్ని గురువారం జడ్పీ సీఈవో శ్రీహరి, ఎంపీడీవో పీవీపీ ప్రకాశ్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జీటీవీ శ్రీనివాస్, తహసీల్దార్ జేవీ సుబ్బారావు, పోలీసులు పరిశీలించారు. పవన్ తన పర్యటనలో భాగంగా దేవాలయ అభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం కేటాయించిన 30 ఎకరాల పత్రాలను అధికారులకు అందజేస్తారు. గ్రామంలో నిర్మించిన 130 మీటర్ల మ్యాజిక్ డ్రెయిన్‌ను, రూ.3.70 కోట్లతో కొండపైకి మంజూరైన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.

ఇదేం న్యాయం!



ఏలూరు కొత్తబస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంకు

ఆర్టీసీ పెట్రోల్ బంకు నిధుల దుర్వినియోగం వ్యవహారం

- నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్
- అధికారులపై చర్యలు నిల్
- నేడు ఆర్టీసీ యూనియన్ల ఆధ్వర్యంలో ధర్నా

ఆర్టీసీ పెట్రోల్ బంకులో నిధుల దుర్వినియోగంలో కిందిస్థాయి సిబ్బంది నలుగురిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ కేసులో చాలా కాలం కిందట పనిచేసిన అధికారులను విచారణలోకి తీసు కోకుండా కిందిస్థాయి ఉద్యోగులపై వేటు వేయడంపై దుమారం రేగు తోంది. అధికారులను కాపాడడానికే స్వాహా చేసిన మొత్తంలో కొంత సొమ్ము జమ చేయించి నట్టు తెలిసింది. కొంతకాలం క్రితం ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన వారిని విచారించక పోవడం విమర్శలకు తావిస్తోంది.

ఏలూరు,నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏలూరు ఆర్టీసీ (పీటీడీ) కొత్తబస్టాండ్ సమీపంలోని పెట్రోల్ బంకులో నిధులు దుర్వినియోగంలో కిందస్థాయి సిబ్బంది నలుగురిపై అధికారులు వేటు వేయడం తీవ్ర దుమారం రేపుతోంది. వైసీపీ ప్రభుత్వం హయాంలో 2021లో ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంకులో ఫోన్ పే, గూగుల్ పే, ఇతర విధాలుగా వినియోగదారులు జమ చేసిన సొమ్ములను ప్రతిరోజు కొంత మొత్తాలను స్వాహా చేసేశారు. బంకు ఏర్పాటు చేసిన కాలం నుంచి ఆడిట్ జరగలేదు. చాలా కాలం తర్వాత ఇటీవల చేపట్టిన ఆడిట్‌లోనే ఉద్యోగులు బండారం బయటపడింది. తూతూమంత్రంగా విచారణ చేపట్టిన అధికారులు అప్పటి డివిజన్, జిల్లా స్థాయి అధికారుల జోలికి వెళ్లకుండా నిధులు దుర్వినియోగం వ్యవహారం ఇటీవల తేల్చారు. ఇందులో మొత్తం రూ.83 లక్షలు మొత్తాలు దుర్వినియోగమైనట్టు నిర్ధారించారు. ఈకేసును తేల్చేయాలని నిర్ణయించిన అధికారులు బుధవారం పొద్దుపోయాక ఈ విభాగంలో సీనియర్ అక్కౌంటెంట్ ఎంఎస్ రావు, ఆడిట్ సెక్షన్ ఉద్యోగి సీహెచ్ సుందరయ్య, బంకు ఏడీసీ బాలరాజు, మెకానికల్ ఫోర్‌మెన్ ప్రేమ్ కుమార్‌లను డీపీటీవో షేక్ షబ్బం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ వివరాలను - మిగతా 8లో



సభలో మాట్లాడుతున్న ఆర్డీవో అచ్యుత్ అంబరీష్

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ఏలూరుటూటౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన ముగింపు సభలో ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, అడిషనల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెమోంటోలు, బెస్ట్ చదువరి అవార్డును అప్పారావుకు అందించారు. పీడీబీటీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ఎస్. మూర్తి, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, సమాచార హక్కు చట్టం అధ్యక్షుడు శివరామకృష్ణ, వయోజన విద్యాఏడీ ఆర్.విజయ కుమార్ పాల్గొన్నారు.

ఎవరి స్థలం.. ఎవరికి రుణం!

- తాడేపల్లిగూడెంలోని రెండు సహకార బ్యాంకుల్లో రూ.13 కోట్ల రుణం
- మేనేజర్లు, సిబ్బందిపై నాటి వైసీపీ నేతల ఒత్తిడితో మంజూరు
- రికవరీ లేక.. పీకల్లోతు నష్టాల్లో డీసీసీబీ.. వసూళ్లకు బోర్డు తీర్మానం

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

స్థలాల పేరిట.. రుణాల దందాతో జిల్లా సహకార బ్యాంకు పీకల్లోతు నష్టాల్లోకి కూరుకుపోయింది. జిల్లాలోని రెండు సహకార బ్యాంకు శాఖల్లో ఇళ్ల స్థలాల పేరిట రుణాలు మంజూరు చేశారు. ఒక్కో స్థలానికి రూ.2 లక్షలు చొప్పున సుమారు 650 మందికి ఇచ్చేశారు. అప్పటి నేతలు బ్యాంకు మేనేజర్లు, సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి తమ బంధువులు, స్నేహితుల పేరుతో రుణాలు తీసుకున్నారు. తిరిగి చెల్లించలేదు. ఇలా తాడేపల్లిగూడెంలోని రెండు సహకార బ్యాంకుల్లో ఏకంగా రూ.13 కోట్లు రుణాలు ఇచ్చేశారు. రికవరీ చేయలేకపోయారు. వాయిదాలు చెల్లించాలంటూ రుణ గ్రహీతలకు నోటీసుల జారీతో అసలు భాగోతం బయటపడింది.



వివిధ రకాల రుణాలు రికవరీ కాకపోవడంతో ఇప్పటికే జిల్లా సహకార బ్యాంకు రూ.100 కోట్ల లోటు బడ్జెట్‌కు చేరింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త బోర్డును ఏర్పాటు చేసింది. లోటుకు గల కారణాలపై డీసీసీబీ బోర్డు దృష్టి పెట్టింది. ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈ రెండు బ్రాంచ్‌ల్లో నిలిచిన రుణాలను రికవరీ చేయాలని దిశా నిర్దేశం చేసింది.

రంగంలోకి దిగనున్న సిబ్బంది

వాస్తవానికి క్షేత్రస్థాయిలో స్థలాలు ఏ రూపంలో ఉన్నాయో పరిశీలించకుండానే రుణాలు ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో సహకార బ్యాంకుల్లో వైసీపీ నేతల హవా నడిచింది. వారి సిఫారసుతోనే స్థలాలకు పెద్ద మొత్తంలో రుణాలు మంజూరయ్యాయి. ఇతర ప్రాంతాల్లోని స్థలాలకు రుణాలు ఇచ్చిన ఘనత సహకార బ్యాంకులకు దక్కింది. తాజాగా రికవరీ కాని రుణాలకు మాత్రం స్థలాలు తాడేపల్లిగూడెం చుట్టుపక్కల ఉన్నట్టు అధికారులు భావిస్తున్నారు. రుణాలు పొందిన వారందరికి అప్పట్లో లబ్ధి చేకూరలేదు. వారి పేరు మార్చి రుణాలు తీసుకున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బ్యాంకుల నుంచి ఇదే తరహాలో రుణాలు తీసుకుని దందా సాగించారు. చివరకు రికవరీలు లేకపోవడంతో వాణిజ్య బ్యాంకులు తాజాగా రుణాలు మంజూరు చేయాలంటే ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. ఇటువంటి దందాలతోనే సహకార బ్యాంకుకు నష్టాలు తెచ్చి పెట్టాయి. తాజాగా బోర్డు ఆదేశాలతో రికవరీ కోసం సిబ్బంది రంగంలోకి దిగనున్నారు. అప్పట్లో రుణాల కోసం తనఖా పెట్టిన దస్తావేజులకు, రుణాలు తీసుకున్న గ్రహీతలకు సంబంధం ఉందా ? లేదా ? అనేది తేల్చనున్నారు.

రూ.216 కోట్లు

ఉమ్మడి పశ్చిమ బ్యాంకుల్లో రీ క్లెయిమ్ చేసుకోని సొమ్ము

- బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు మర్చిపోతే తీసుకునే అవకాశం
- ఇప్పటివరకు ఖాతాదారులకు రూ.3 కోట్లు చెల్లింపు

మీ పేరిట బ్యాంకు ఖాతా మురిగిపోయిందా ? అందులో సొమ్ములు వున్నాయా ? ఓ సారి గుర్తు చేసుకోండి. ఎందుకంటే ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అలాంటి సొమ్ము రూ.216 కోట్లు వుంది. వీటిని తీసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. ఈ రోజే బ్యాంకును సంప్రదించండి.



యూనియన్ బ్యాంకు విడుదల చేసిన మీ డబ్బు మీహక్కు బ్రోచర్

భీమవరం టౌన్/ఏలూరు సిటీ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): సాధారణంగా బ్యాంకుల్లో ఏడాదిపాటు ఎటువంటి లావాదేవీలు నిర్వహించకపోతే ఆ బ్యాంకు ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. రెండేళ్ల పాటు బ్యాంకుల్లో ఏ ఆధారాలు చూపించకుండా బ్యాంకు ఖాతాల్లోని సొమ్ములు తీసుకోకపోతే డార్మెంట్ ఖాతాగా పిలుస్తారు. ఆపై ఎనిమిదేళ్ల పాటు ఆధారాలు ఇవ్వకుంటే ఖాతాల్లోని సొమ్ములు రిజర్వుబ్యాంకులో డిపాజిట్ ఎడ్యుకేషనల్ అవేర్‌నెస్ ఫండ్‌లోకి చేరతాయి. ఇప్పుడు తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి 'మీ డబ్బు, మీ హక్కు.' నినాదంతో అక్టోబరు 4 నుంచి మూడు నెలల ప్రచారాన్ని ప్రారంభించి బ్యాంకుల్లో స్తంభించిన సొమ్ములను తిరిగి తీసుకునే అవకాశం కల్పించింది. ఈ మేరకు బ్యాంకులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాయి. బ్యాంకుల్లోని డిపాజిట్లు, బీమా ఆదాయం, మ్యూచువల్ ఫండ్స్, డివిడెండ్, షేర్లు వంటి క్లయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను గుర్తించి క్లయిమ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ (డీఎఫ్ఎస్) సూచనల ప్రకారం స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సూచనల మేరకు అన్ని బ్యాంకులు, బీమా కంపెనీల భాగస్వామ్యంతో ఇటీవల ఏలూరు, భీమవరం కలెక్టరేట్‌లలో జిల్లాస్థాయి కస్టమర్ ఔట్రిచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉమ్మడి పశ్చిమలో రూ.216 కోట్లు

ఏలూరు జిల్లాలో 35 బ్యాంకులకు సంబంధించి 315 బ్రాంచిలున్నాయి. అన్ని బ్రాంచిలలో పదేళ్ల దాటి ఉన్న సొమ్ములు రిజర్వు బ్యాంకులోని ఖాతాల్లోకి జమ అయ్యాయి. ఈ మొత్తం రూ.106 కోట్లు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 40 - మిగతా 8లో

దరఖాస్తులు ఇలా..

- బ్యాంకు ఖాతాల్లో పదేళ్ల దాటి స్తంభించిన సొమ్ములను తిరిగి తీసుకోవడానికి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్, పాన్, రేషన్ కార్డు వంటి ధ్రువపత్రాలను అందజేయాలని ఏలూరు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి తెలిపారు. పదేళ్ల కన్నా తక్కువ సమయంలో బ్యాంకుల్లో నిలిచిపోయిన సొమ్ములు తీసుకోవడానికి, బ్యాంకు ఖాతాను రెగ్యులర్ చేసుకోవడానికి బ్యాంకులు నిర్దేశించిన ధ్రువపత్రాలను అందజేయాలి. పూర్తి వివరాల కోసం ఆయా బ్యాంకులను సంప్రదించాలి.

ఖాతాను గుర్తించడం ఎలా..?

- వ్యక్తిగత ఖాతాదారులైతే ఉద్గమ్ పోర్టల్ (udgam.rbi.org.in)లో తమ పేరు, ఖాతా లేదా డిపాజిట్ ఉన్న బ్యాంకు పేరు ఎంటర్ చేయాలి. ఓటర్, పాన్‌కార్డు నంబర్, డ్రైవింగ్ లైసెన్సు, పాస్‌పోర్టు నంబర్ లేదా ఖాతాదారుడి పుట్టిన తేదీ సర్టిఫికెట్.. వీటిలో ఏదో ఒకటి సమర్పించాలి. ఒకవేళ పై వివరాలేవీ లేకపోయినా ఉద్గమ్ పోర్టల్‌లో వ్యక్తిగత, సంస్థాగత ఖాతాదారులు తమ చిరునామా ఎంటర్ చేయడం ద్వారా తమ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకోవచ్చు.
- ఉద్గమ్ పోర్టల్ ద్వారా మర్చిపోయిన ఖాతాలు లేదా డిపాజిట్లు క్లెయిమ్ చేసుకోవడం కష్టమనిపిస్తే... ఖాతా లేదా డిపాజిట్ ఉన్న బ్యాంకుకు చెందిన ఏదైనా బ్రాంచ్‌కు వెళ్లి ఆధార్, పాస్‌పోర్టు, ఓటర్ ఐడీ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు వంటి వివరాలు సమర్పించాలి. ఈ వివరాలను నిర్ధారించుకున్న తర్వాత బ్యాంకు మీ సొమ్మును వడ్డీతో సహా చెల్లిస్తుంది.

నిరుపయోగం!

- రైతులకు అందని ఆక్వా ల్యాబ్స్ సేవలు
- కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా



ఏలూరులోని ఆక్వా ల్యాబ్

ఏలూరు టూటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):జిల్లాలో ఆక్వా ల్యాబ్స్ నిరుపయోగంగా మారాయి. గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పరికరాలు మరమ్మతులకు గురి కావడంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అయింది. ఆక్వా రైతులకు బాసటగా నిలిచి నాణ్యమైన, అధిక ఉత్పత్తులు సాధించడం కోసం 2017లో అనాటి టీడీపీ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది. ఒక్కొక్కటి రూ.80 లక్షలతో ఏలూరు, కైకలూరు, భీమడోలులో ఏర్పాటు చేశారు. అనంతరం ఆక్వా రైతుల సౌకర్యార్థం మరో రూ.84 లక్షలతో ఆధునాతన పరికరాలు ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్‌లలో మట్టి, నీరు, మైక్రో బయాలజీ, మేత, ఈసీఆర్ పరీక్షలు చేస్తారు. రైతులు మట్టి, నీరు తీసుకొస్తే పరీక్షలు నిర్వహించి సరైన సలహాలు, సూచనలు ఇస్తుంటారు.

పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

గత వైసీపీ ప్రభుత్వం ఆక్వా ల్యాబ్‌లను పట్టించుకోకుండా నిర్వీర్యం చేయడంతో పరికరాలు మూలన పడ్డాయి. వాటికి మరమ్మతులు చేయాలంటూ రెండుసార్లు అధికారులు గత ప్రభుత్వానికి విన్నవించినా ఎటువంటి స్పందన రాలేదు. క్రమేణ రైతులు ఆక్వా ల్యాబ్‌లకు వచ్చి పరీక్షలు చేయించుకోవడం మానివేశారు. జిల్లాలో 26 వేలకు పైగా ఆక్వా రైతులున్నారు. ప్రతీనెల ఒక్కో ల్యాబ్‌లో కేవలం 100 పరీక్షలు మాత్రమే చేస్తున్నారు. చాలామంది రైతులు ప్రైవేటు ఆక్వా ల్యాబ్‌ల్లోనే పరీక్షలు చేయించుకుంటున్నారు.

ఆక్వా ల్యాబ్ సేవలు వినియోగించుకోండి



రైతులు ఆక్వాల్యాబ్ సేవలు వినియోగించు కోవాలి. పంట వేసే ముందు మట్టి, నీరు ల్యాబ్‌కు తీసుకొచ్చి పరీక్షలు చేయించుకోవాలి. సచివాలయాల్లో ఫిషరీస్ అసిస్టెంట్లు ఉన్నారు. మట్టి, నీరు వారికి ఇస్తే వారు ల్యాబ్‌కు తీసుకొచ్చి పరీక్షలు చేయించి రైతులకు అందించి సలహాలు, సూచనలు ఇస్తారు. ల్యాబ్‌ల్లోని పరికరాల మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వానికి పంపించాం.

- భవిత,ఎఫ్‌డీవో



ఎరువుల గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న ఏడీఏ బుజ్జిబాబు

ఎరువుల గోడౌన్ తనిఖీ

కొయ్యలగూడెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): డీసీఎంఎస్ ద్వారా నడుపుతున్న గోడౌన్‌ను వ్యవసాయ శాఖ ఏడీఏ బుజ్జిబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎరువులను సక్రమంగా రైతులకు అంద జేయాలని ఈ గోడౌన్లను రైతులు వినియో గించుకోవాలన్నారు. ఎరువులను ఇన్వాయిస్‌లో తనిఖీ చేశారు. నాణ్యత కోసం నమూనాలు సేకరించాలని మండల వ్యవసాయ శాఖాధికారి పోశా రావును ఆదేశించారు. ఆయనతో పాటు వ్యవసాయ శాఖాధికారులు ఉన్నారు.

ఉచిత వైద్యసేవకు సొమ్ములు వసూళ్లు

- రెండు నెట్‌వర్క్ ఆసుపత్రులకు జరిమానా
- ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా రోగుల నుంచి సమాచార సేకరణ
- ఎన్టీఆర్ వైద్యసేవ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలకు కలెక్టర్ నిర్ణయం



ఏలూరు అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవలకు రోగులనుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న కారణాలపై జిల్లాలోని రెండు నెట్‌వర్క్ ఆసుపత్రులకు కలెక్టర్ వెట్రిసెల్వి జరిమానా విధించారు. మరో నెట్‌వర్క్ ఆసుపత్రిపై వచ్చిన ఫిర్యాదుపై రీ ఎంక్వయిరీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవ పథకం కింద నమోదైన 32 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో రోగులకు అందుతున్న ఉచిత వైద్యసేవలపై ఇటీవల ఐవీఆర్ఎస్ ఫోన్‌కాల్స్ ద్వారా సంబంధిత రోగుల నుంచి సేకరించిన సమాచారం, నిబంధనల ఉల్లంఘనతో నమోదైన ఫిర్యాదులపై గురువారం కలెక్టరేట్‌లో ఎన్టీఆర్ వైద్యసేవలు-జిల్లాస్థాయి క్రమశిక్షణ చర్యల కమిటీ(డీడీసీ) సమావేశం జరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ సమీక్షించారు. ఉచితవైద్యసేవ కోసం రిజిస్టరైన రోగి వద్ద ఎక్స్‌రే నిమిత్తం డబ్బులు వసూలు చేశారనే కారణంపై ఏలూరు గుడ్‌సమరిటన్ క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యానికి రూ.3,500, ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవ కింద ఆసుపత్రిలో చేరిన గర్భిణీకి జన్మించిన శిశువుకు ఇన్వెస్టిగేషన్స్ నిమిత్తం డబ్బులు వసూలు చేశారనే అభియోగంపై జంగారెడ్డిగూడెం సాయిస్ఫూర్తి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి రూ.40 వేలు జరిమానా విధించారు. వసూలు చేసిన డబ్బులకు నిబంధనల ప్రకారం పది రెట్లు జరిమానాగా విధిస్తారు. ఔషధాలను బయట కొనుగోలు చేసినట్టు ఓ రోగి ఫిర్యాదు చేసిన కేసులో నూజివీడులోని జిఫర్డ్ మెమోరియల్ హాస్పిటల్‌పై మరోదఫా విచారణ చేసి, తదుపరి సమీక్ష సమావేశానికి నివేదికను అందజేయాలని ఎన్టీఆర్ ఉచిత వైద్యసేవ ట్రస్టు జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్‌ను ఆదేశించారు. వీటితో పాటు ఉచితవైద్యసేవ పథకాన్ని జిల్లాలో పర్యవేక్షించే జిల్లా కో-ఆర్డినేటర్, టీమ్ లీడర్లు, ఆరోగ్యమిత్రల పరిశీలనలో మరో 15 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు పొందిన రోగుల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవకు రిజిస్టర్ కాక ముందు చేసిన రోగ నిర్ధారణ పరీక్షలకు వసూలు చేసిన డబ్బులను రిజిస్టరైన తర్వాత ఆసుపత్రుల యాజమాన్యాలు - మిగతా 8లో

ప్రాబ్లమ్ జోన్




ఆదివారపుపేటలో తొలగించిన డ్రెయిన్ మూత.. పవరుపేటలో అంబికా భవన్ మలుపు వద్ద ఒరిగిన స్లాబ్

మూతలు లేని డ్రెయినేజీలు

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):నగరంలోని ఆదివారం పేటలోని పెన్షన్‌లైన్ ముస్లిం యూత్ అసోసియేషన్ రోడ్డు వద్ద డ్రెయినేజీపై మూతను తొలగించి దాదాపు రెండు నెలలైనా పూడికలు తీసిందిలేదు. తిరిగి మూతను పెట్టింది లేదు. డ్రెయిన్ మూత తీసిన భాగం రోడ్డు మధ్యలోనే ఉండడంతో పొంచి ఉన్న ప్రమాదాలంటూ ఈ ప్రాంత ప్రజలు భగ్గుమంటున్నారు. పవరుపేటలోని అంబికా భవన్ సమీపంలో మలుపు వద్ద డ్రెయినేజీపై గల స్లాబ్ మూత విరిగి రెండు నెలలైనా తిరిగి ఆ మూతను తొలగించి కొత్త మూత వేయలేదు.



కొత్తూరు సంపద కేంద్రం సమీపంలో చెత్త తగులబెడుతున్న దృశ్యం

సంపదను తగలబెట్టేస్తున్నారు..

పెదపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద సృష్టించాలంటూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి సంపద కేంద్రాలను (డంపింగ్‌యార్డు)లను ఏర్పాటు చేశారు. వాటిని మాత్రం పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాలేదు. గ్రామాల్లో సేకరించిన చెత్తను వేరుచేసి వాటి నుంచి సంపద సృష్టించాల్సింది పోయి అవే సంపద కేంద్రాల సమీపంలో పోగులు పోసి నిప్పు పెట్టి తగులబెట్టేస్తున్నారు.



చింతలపూడి-టి.నర్సాపురం రోడ్డు నరకం

చింతలపూడి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):చింతలపూడి-టి.నర్సాపురం రోడ్డు అడుగడుగునా గోతులమయంగా ఉన్నది. 15 సంవత్సరాలుగా అడుగడుగునా గోతులున్నా శాశ్వత మరమ్మతులు లేవు సరికదా రోడ్డు కూడా వేయడంలేదు. రాత్రివేళ ఈ రోడ్డులో రాకపోకలు మానుకుంటున్నారు. గత ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వస్తే ఈ రోడ్డు సమస్య తీరుతుందని, లోకేశ్ కూడా ఈ రోడ్డులో పాదయాత్ర చేశారని, ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్నా అధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని దీని వంక చూడడంలేదని ఆరోపిస్తున్నారు. చింతలపూడి నగర పంచాయతీ చెత్త అంతా ఈ మార్గంలోని రోడ్డు పక్కన డంపింగ్ చేస్తుండటంతో దుర్వాసన, దోమలు, వర్షంపడితే మరింత కంపుతో ముక్కుమూసుకుని వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొన్నది. కాగా టి.నర్సాపురం నుంచి చింతలపూడి వరకు సుమారు ఏడు కిలోమీటర్లు రోడ్డు వేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. అయితే టి.నర్సాపురం మండల కేంద్రం నుంచి కృష్ణనగర్ వరకు ఏడు మీటర్ల రోడ్డు విస్తరణ చేశారు. కృష్ణనగర్ నుంచి చింతలపూడి వరకు ఈ గోతుల సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ మార్గంలో తీగలవంచ, కృష్ణనగర్ తప్ప గ్రామాలు లేకపోవడంతో ఓట్లు తక్కువగా ఉన్నాయని, మనకెందుకులే అని గత 15 ఏళ్ళుగా ఇదే ధోరణి ప్రజాప్రతినిధుల్లో ఉందని, అందుకే రోడ్డు నిర్మాణం చేయడంలేదని ఆరోపణలు చేస్తున్నారు.

ఓట్లు లేవనే రోడ్డు వేయడం లేదు

టి.బాబు, సీపీఐ, చింతలపూడి



ఈ రోడ్డు మార్గంలో ఎక్కువగా ఓట్లు లేవని కొత్త రోడ్డు వేయకు ండా నిర్లక్ష్యం చేస్తున్నారు. కాని మార్గంలో గోతులు ప్రమా దకరంగా ఉన్నాయి. ప్ర మాదాలు జరగకముందే రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

ఉండి-చేబ్రోలు జాతీయ రహదారికి తూట్లు



ఉండి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి):ఉండి-చేబ్రోల్ జాతీయ రహదారికి తూట్లుపడ్డాయి. ఉండి నుంచి ఆరేడు వరకు గల ఈరహదారి కురిసిన వర్షాలకు అస్తవ్యస్తంగా మారాయి. రోడ్డు మధ్యలో పడిన గోతులతో ప్రయాణికులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత ఏడాది ప్యాచ్ వర్క్‌లు జరిగినా వర్షాలతో రోడ్డు పాడైంది.

పశువైద్యశాల భవన నిర్మాణం ఎప్పటికో..



నిర్మాణం అసంపూర్తిగా ఉన్న పశు వైద్యశాల

పెనుగొండ, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):ఏళ్ళు గడుస్తున్నా పెనుగొండలో పశు సంవర్ధక శాఖ పశు వైద్య శాలకు మోక్షం కలగడం లేదు. ప్రతి రోజూ ఈ వైద్యశాలలో పశువులకు వైద్య సేవలు అందుతుంటాయి. అయితే ఈ పశు వైద్యశాల నిర్మాణం మాత్రం మధ్యలో నిలిచిపోవడంతో అధికారులు, రైతులు కూడా ఇబ్బందులుపడుతున్నారు. పెనుగొండలో ఏడు సంవత్సరాల క్రితం రూ.85 లక్షలతో పశు వైద్యశాల నిర్మాణం చేపట్టారు. సహాయ సంచాలకుల కార్యాలయం కావడంతో భారీ స్థాయిలో నిర్మాణం చేపట్టారు. ఈ భవనాన్ని రెండు అంతస్తులుగా నిర్మాణం చేపట్టారు. క్రింది అంతస్తులో దాణా, పశువులకు అవసరమైన అత్యవసర మందులు అందుబాటులో ఉండేందుకు, మొదటి అంతస్తులో సహాయ సంచాలకుల కార్యాలయం, గ్రామీణ పశువైద్యులతోనూ, రైతులనూ సమీక్షా సమావేశాలు నిర్వహించేందుకు అనువుగా ఈ నిర్మాణం చేట్టారు. స్లాబ్‌లు వేసి గదులు నిర్మించంతో పాటు సిమెంట్‌కు సంబంధించిన పనులు పూర్తి చేశారు. బిల్లులు సకాలంలో అందకపోవడంతో నిర్మాణం మధ్యలోనే నిలిపివేశారు. మరుగుదొడ్లు, కిటికీలు, గదులకు తలుపులు, విద్యుదీకరణ, అల్మారాలు, ఇతర పనులు పూర్తి చేయాల్సి ఉంది. చేసేది లేక సిబ్బంది కూడా ఇదే భవనంలో విధులు నిర్వహిస్తున్నారు.

అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప

స్వాములకు భిక్ష అనేది రుచి, శుచితో కూడుకున్నది. ఈ కార్యక్రమం ఎంతో శ్రమ, ఖర్చుతో కూడుకున్నది. అయినప్పటికీ అనేక మంది ఏళ్లతరబడి స్వాములకు భిక్ష అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు, దాతల సహకారంతో పాటు స్వామి ఆశీస్సుల వల్లే తమకు అన్నదానం చేయడం సాధ్యమైందని దాతలు అంటున్నారు. అయ్యప్ప, శివ, వేంకటేశ్వర స్వామి మాలధారులకు నింతర భిక్ష ఏర్పాటు అభినందనీయం

-జంగారెడ్డిగూడెం/పెదపాడు/తణుకు/ భీమవరం టౌన్/పాలకోడేరు

కూరగాయలకు రూ.లక్షల్లో ఖర్చు



ఒక కూరగాయల వ్యాపారి ప్రతి ఏడాది కొన్ని ఆలయాల్లో జరిగే అన్నదాన కార్యక్రమాలకు ఉచితంగా కూరగాయలను పంపిణీ చేస్తున్నారు. దాదాపు ప్రతి ఏడాది రూ.15 నుంచి రూ.16లక్షల విలువైన కూరగాయలను పంపిణీ చేస్తున్నారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి వగ్యాల పుల్లారావు అన్నదాన ప్రియుడు. చుట్టు పక్కల ఆలయాల్లో ఎక్కడ అన్నదానం జరిగినా ఆయనే ఉచితంగా కూరగాయలను పంపిణీ చేస్తున్నారు. 13 సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆలయ అన్నదాన కార్యక్రమానికి కావలసిన కూరగాయలను కూరగాయల వ్యాపారి వగ్యాల పుల్లారావు అంద జేస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో కూరగాయలను ఉచితంగా అందించే అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం అని, స్వామి వారి ఆశీస్సులతో అందరి వ్యాపా రాలు బాగుండాలని ఆయన ఆశిస్తున్నారు. ఐఎస్ జగన్నాధపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తొలిఏకాదశి రోజు సుమారు 6 వేల మందికి జరిగే అన్నదానం నిర్వహిస్తున్నారు.

కుటుంబ సభ్యుల సహకారంతో..



కుటుంబసభ్యుల సహకారాలు, దాతల ప్రోత్సాహంతో 2014 వ సంవత్సరంలో మాలధారణ చేసిన స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని ఎనిమిది సంవత్సరాలు నిర్వహించాను. అన్నదానం చేసే శక్తిని స్వామి నాకు ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను. భిక్ష ఏర్పాట్లలో నా భార్య సౌభాగ్యలత, అన్నవదినలు నారాయణబాబు, మీనాకుమారి నాకు ఎల్లప్పుడూ తోడుగా ఉన్నారు.

- లావేటి శ్రీనివాసరావు, సత్యవోలు

అయ్యప్ప ఆశీస్సులతోనే...



తొమ్మిదేళ్ల నుంచి అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేయడం అయ్యప్ప ఆశీస్సులతోనే సాధ్యం అవుతుంది. గతంలో మా ల వేసుకున్న సందర్భంలో భిక్ష కోసం ఇబ్బం దులు తెలుసుకున్నానని, అందు వల్లే సొంతంగా భిక్ష ఏర్పాటు చేశా.

- చక్కా రామకృష్ణ, తణుకు

సేవ చేయడం భాగ్యం



అయ్యప్ప స్వాము లకు సేవ చేసే భాగ్యం తమ కు కలిగించిన అ య్యప్ప స్వామికి పాదాభివం దనాలు. ఇది కేవలం స్వామి కృప కటాక్షముల వల్లే సాధ్యం.

- మనోజ్, తణుకు

ప్రతి రోజు భిక్ష



గొల్లలకోడేరులోని నారాయణ రెస్టారెంట్ అధినేత నేతల నారాయణ గ్రామంలోని అయ్యప్ప స్వామి మందిరం వద్ద కొన్నేళ్లుగా స్వాములకు భిక్షను అంది స్తున్నారు. ఈ ఏడాది కూడా డిసెంబర్ 2వ తేదీ వరకు స్వాములకు ప్రతిరోజూ భిక్షను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. **- పాలకోడేరు**

13 ఏళ్లుగా అయ్యప్ప ఆలయంలో అన్నదానం



గుర్వాయిగూడెం అయ్యప్పస్వామి ఆలయంలో భిక్ష స్వీకరిస్తున్న స్వాములు

గుర్వాయిగూడెం అ య్యప్ప స్వామి దేవస్థానంలో 13 ఏళ్లుగా అయ్యప్ప దీక్షాధారులకు అన్నదానం చేస్తున్నారు. ఏటా విజయదశమి మొదలు కుని స్వాములు దీక్షను విర మించే వరకు సుమారు 45 నుంచి 50 రోజుల పాటు ప్రతి రోజు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారు. ప్రతి రోజు సుమారు 700 నుంచి 1000 వరకు స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దీనికి ఒక కమిటీగా ఏర్పాటు అయ్యి అన్నీ వారై ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారు. దాతల సహకారాన్ని కూడుకుని ఆలయ అభి వృద్ధికి, ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిని పెడుతున్నారు.

ఏ దీక్షధారులు వచ్చినా ప్రసాదం అందిస్తాం



భీమవరంలో అయ్యప్పలకు ఉచితంగా భిక్ష అందించాలని 2007 నుంచి ప్రయత్నాలు చేశాం. అయితే ఇబ్బం దులు ఎక్కువగా ఉంటాయని చెప్పటంతో కొంత వెనుక అడుగు వేశా. 2023లో ఒక నిర్ణయానికి వచ్చి తన స్నేహితులతో మాట్లాడి ఉచిత భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించా. దాదాపు మూడేళ్ళ నుంచి నిరంతరాయంగా కొనసాగిస్తున్నాం. దాతల సహకారం కూడా ఉంది. అంతా స్వామి కృప. ఏ దీక్షధారులు వచ్చినా అన్నప్రసాదం అందిస్తాం. ఉదయం 11-30 నుంచి 2గంటల వరకు అందిస్తాం.

- కొండా ఉదయ బాలాజీ బాలాజీస్వామీపీఠం, భీమవరం

నా కుటుంబం వెన్నంటి ఉంది



2017వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఆరుసార్లు సుమారు 400 మందికి అయ్యప్ప, భవానీ, మాలధారణ చేసిన స్వాములకు భిక్ష అందిస్తున్నాము. బంధుమిత్రులు, స్నేహితులతో పాటుగా దాతల తగిన సహకారం అందిస్తున్నారు. నా భార్య హరిణి, కుమారులు నాకు ఎల్లప్పుడూ వెన్నంటి వున్నారు.

-వేమూరి శ్రీనివాసరావు, అభయాంజనేయస్వామి దేవాలయ ఛైర్మన్, అప్పనవీడు

ముంచుకొస్తున్న మౌఢ్యమి

- శుభకార్యాలకు 76 రోజుల బ్రేక్..
- మార్గశిరంలో తక్కువ ముహూర్తాల్లో మెండుగా పెళ్లిళ్లు..
- ఈనెల 22 నుంచి 27 వరకు భారీగా పెళ్లిళ్లు



ద్వారకాతిరుమల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఈ మార్గశిరమాసంలో వివాహాలను చేసుకునేందుకు శుక్రమౌఢ్యమి కారణంగా అతి తక్కువ ముహూర్తాలు ఉన్నాయి. దీంతో తమ పిల్లలకు పెళ్లిళ్లు చేసేందుకు పెద్దలు తొందరపడుతున్నారు. ఈనెల 22 నుంచి 27 వరకు మాత్రమే మంచి ముహూర్తాలుండటంతో పలు జంటలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటికానున్నాయి. కార్తీకంలో అంతంత మాత్రంగా జరిగిన పెళ్లిళ్లు ఈ మార్గశిరంలో తక్కువ ముహూర్తాలలో ఎక్కువగా కానున్నాయి. అయితే మౌఢ్యమి కారణంగా కేవలం 6రోజులకే పరిమితం కానున్నాయి. ఇందుకు చిన వెంకన్న క్షేత్రం ఓ వేదిక కానుంది. ఆఖరి ముహూర్తాలైన ఈనెల 26, 27న భారీగా వివాహాలు జరుగనున్నాయని పంచాగకర్త, వాస్తు, జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ కాశీభొట్ల పార్వతీశ్వర శర్మ చెబుతున్నారు. ఆతరువాత శుక్రమౌఢ్యమి వస్తుండటంతో దాదాపు 76రోజుల పాటు వివాహాది శుభకార్యాలకు బ్రేక్ పడనుంది. ఈనెల 30 నుంచి శుక్రమౌఢ్యమి ప్రారంభమై మాఘ మాస బహుళ ఏకాదశి అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు పెళ్లిళ్లు ఉండవు.

మూఢమి అంటే

ఇది ఒక అశుభకాలం. ఈ సమయంలో ఎటువంటి శుభకార్యాలు తలపెట్టకూడదు. రవితో శుక్రుడు కలిసి ఉండే కాలమే శుక్రమౌఢ్యమి. అలాగే గురుడుతో సూర్యుడు కలిసి ఉండేది గురు మౌఢ్యమి అంటాం. శుభగ్రహాలైన గురు, శుక్రులు మౌఢ్యమి సమయంలో తేజస్సును కోల్పోవడం వల్ల శుభకార్యాలు జరగవని పండితులు చెబుతు న్నారు.

ఏవి చేయచ్చు .. ఏవి చేయకూడదు

పెళ్లిళ్లతో పాటు ఇతర శుభకార్యాలు, విద్యారంభ కార్యక్రమాలు, యాత్రలు, కొత్తప్రయాణాలు, కొత్త వ్యాపారాలు, రాజ్యాభిషేకం, వంటివి చేయకూడదు. అయితే కొన్ని అనివార్య నిత్యకర్మలకు ఈ మౌఢ్యదోషం వర్తించదని చెబుతున్నారు. నిత్యప్రయాణాలు, నిత్యారాధన, అభిషేకం, నవగ్రహ శాంతి, జప, హోమాదిశాంతులు, సీమంతం, నామకరణం, అన్నప్రాసన, పాత ఇంటి మరమ్మతులు, నూతన వస్త్రధారణ, చాతుర్మాసవ్రతాలు వంటివి శుక్రమౌఢ్యమి రోజులల్లో వచ్చినా చేయవచ్చని పండితులు చెబుతున్నారు.

ఊపందుకుంటున్న పెళ్లి పనులు

ఇదిలా ఉంటే తక్కువ ముహూర్తాలకు తగ్గట్టే పెళ్లిళ్లు వందల సంఖ్యలో జరుగనున్నాయి. ఇప్పటికే జిల్లాలో చాలా వరకు కల్యాణమండపాలు బుక్ అయ్యాయి. ప్రధానంగా శ్రీవారి క్షేత్రంలో ఈ ఆరు రోజుల్లో ఉండే ముహూర్తాల్లో ఎన్నో పెళ్లిళ్లు జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే చాలా వరకు గదులు. సత్రాలు, కాటేజీలు. కల్యాణమండ పాలు బుక్ అయ్యాయి. కేటరింగ్, పచ్చిపూల మండపాలు, అలంకరణ, లైటింగ్, బాజాబజంత్రీలు, ట్రావెల్స్, పురోహితులకు మంచి డిమాండ్ కనిపిస్తున్నది. పెళ్లిబృందాలవారు తమ ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారు. వినియోగదారులను ఆకర్షించేందుకు ఇప్పటికే క్షేత్రంలోని పలు ప్రైవేటు కల్యాణ మండపాలు, దేవస్థానం కల్యాణమండపాలు విద్యుద్దీపాలతో మిరుమిట్లుగొలుపుతున్నాయి. వివాహ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి పచ్చిపూల మండపాలు. రూ50వేలు నుంచి రూ.4లక్షలకు పైగా డిమాండ్‌ను బట్టి పలుకుతున్నాయి.

మార్గశిరంలో మూహూర్తాలివే..

ఈనెల 22న రాత్రి 8.49 గంటలకు, 9.46, తెల్లవారుజామున 5.23 గంటలకు, 23న ఉదయం 9.28 గంటలకు, 10.59, 25న ఉదయం 5.11 గంటలకు, 26న ఉదయం 9.16, తెల్లవారుజామున 5.07 గంటలకు ముహూర్తాలున్నాయి. 27న ఉదయం 9.12, రాత్రి 8.28కు తెల్లవారుజామున 5.13లకు, 28న ఉదయం 10.38లకు ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు.

మౌఢ్యమిలో శుభకార్యాలు వద్దు



ఏ శుభకార్యం తలపెట్టినా గురు, శుక్ర గ్రహాలు బలంగా ఉండాలి. సూర్యుడి స్థానాలను బట్టి శుక్ర, గురు మూఢమిలు ఉంటాయి. తమ గమనంలో ఈ గ్రహాలు సూర్యునికి దగ్గరగా రావడం వల్ల అవి తమ కాంతిని కోల్పోతాయి. అప్పుడే మూఢమి ఏర్పడి గ్రహ ప్రభావం తగ్గ డం వల్ల శుభకార్యాలు తలపెట్టరు. ఈ మార్గ శిరంలో అన్ని నక్షత్రాల వారికి తగిన బలమైన ముహూర్తాలున్నాయి.

- కాశీభొట్ల పార్వతీశ్వరశర్మ, పంచాంగకర్త, వాస్తు, జ్యోతిష్య పండితులు, పోలసానిపల్లి

మద్దిలో ముగిసిన కార్తీకమాస మహోత్సవాలు



జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 20, (ఆంధ్రజ్యోతి) : గుర్వా యిగూడెం మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో జరుగుతున్న కార్తీకమాస మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. అక్టోబరు 22వ తేదీన ప్రారంభమైన కార్తీకమాసోత్సవాలు శనివారంతో ముగిసిన సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా మహోత్సవాల్లో ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

23 నుంచి సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాలు



ఆలయం వద్ద పందిరి వేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం నుంచి స్వామివారి కల్యాణమహోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈవో ఎన్వీ సత్యన్నారాయణమూర్తి తెలిపారు. ఈనెల 23 నుంచి 29 వరకు జరగనున్న ఈ ఉత్సవాలను పురస్కరించుకుని దేవస్థానం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. ఇందునిమిత్తం ఏర్పాట్లను గురువారం ప్రారంభించారు. ఇందులో భాగంగా స్వామివారి తిరువీధి సేవలకు గాను వాహనాలను, ద్వారాలను రంగులతో ముస్తాబు చేస్తున్నారు. అలాగే విద్యుత్ దీప తోరణాలతో సుందరీకరిస్తున్నారు. 23న ఉదయం 9-30గంటల ప్రాంతంలో స్వామివారిని పెండ్లికుమారునిగాను. అమ్మవార్లను పెండ్లికుమార్తెలుగా చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 26న రాత్రి 7గంటల ప్రాంతంలో స్వామివారి దివ్యకల్యాణం. గ్రామోత్సవాన్ని జరుపుతామని ఆలయ ఈవో మూర్తి తెలిపారు. అలాగే 27న నెమలివాహనంపై స్వామివారిగ్రామోత్సవం, 28న వసంతోత్సవం, ధ్వజారోహణ, శ్రీమహాపూర్ణాహుతి, 29న రాత్రి ద్వాదశకోవెల ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ఏలూరు ఆస్పత్రిలో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు



శస్త్ర చికిత్స అనంతరం వీరాస్వామితో మాట్లాడుతున్న వైద్యులు

ఏలూరు క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్స విభాగం వైద్యులు అరుదైన రెండు ఆపరేషన్లను నిర్వహించారు. దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ (36) తన ముఖం ఎడమ పక్క వాపు వల్ల ఎడమ కన్ను ఉబ్బి ముందుకు పొడుచుకువచ్చి చూపు మందగించిందని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి ఈనెల 18వ తేదీన వచ్చాడు. అతనికి వెంటనే ఆసుపత్రి ఇఎన్‌టి వైద్యులు పరీక్షలు చేసి సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్‌లు చేయించారు. అతనికి సైనోనేసల్ క్యాన్సర్ అని గుర్తించారు. అతనికి శస్త్ర చికిత్స నిర్వహించి అతని కన్నుకు సమీపంలో ఉన్న క్యాన్సర్ కణితను తొలగించాల్సి ఉందని గుర్తించారు. ఈ విషయాన్ని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎంఎస్ రాజుకు తెలియజేయడంతో అందుకు అవసరమైన శస్త్ర చికిత్స వైద్య సామగ్రిని సమకూర్చారు. దీంతో వెంకట సత్యనారాయణకు శస్త్ర చికిత్సకు సిద్ధం చేశారు. ఇఎన్‌టి హెచ్‌వోడి డాక్టర్ బి.సుధ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ అనిత, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ అచ్యుతరామయ్య, డాక్టర్ శివరామ్ కలిసి సత్యనారాయణకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించి అతని కణితిని తొలగించారు. తొలగించిన తరువాత అతను చూపును తిరిగి పొందగలిగాడు.

- పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు గ్రామానికి చెందిన వీరాస్వామి (56) ఏలూరు ప్రభుత్వాసుపత్రిలోని చెవి, ముక్కు, గొంతు విభాగానికి వచ్చాడు. తన గొంతులో ఇబ్బంది, గొంతు బొంగురు ఉందని వైద్యులకు తెలియజేశాడు. దీంతో ఇఎన్‌టి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. స్వరపేటికపైన ఒక కణిత ఉన్నట్లుగా గుర్తించారు. మైక్రోలారింజియల్ ఆపరేషన్ నిర్వహించి కణితిని తొలగించారు. దీంతో అతని స్వరపేటిక తిరిగి బొంగురు లేకుండా యథావిధిగానే మాట తిరిగి వచ్చింది. ఈ రెండు ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడంతో ఆసుపత్రి వైద్యుల బృందాన్ని డాక్టర్ ఎంఎస్ రాజు అభినందించారు.

జాతీయ చిత్రలేఖన పోటీలకు జాహ్నవి

ఏలూరు అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ఆధ్వర్యంలో ఉత్తమ విద్యుత్ సామర్థ్యం అనే అంశంపై నిర్వహించిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలో జంగారెడ్డిగూడెం మండలం, లక్కవరంలోని జడ్పీ హైస్కూలు విద్యార్థిని కాసారపు జాహ్నవి ద్వితీయ బహుమతిని గెలుచుకుని ఢిల్లీలో జరుగనున్న జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపికైందని డీఈవో వెంకటలక్ష్మమ్మ, జిల్లా సైన్స్ ఆఫీసర్ సోమయాజులు ఓ ప్రకటనలో తెలిపారు. విజేతను, తర్ఫీదునిచ్చిన డ్రాయింగ్ టీచరు ఎం.మనోహర్‌ను స్థానిక ఎంఈవోలు బి.రాముడు, జి.రాములు, స్కూలు హెచ్‌ఎం జి.దుర్గారావు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ దుర్గారెడ్డి, ఉపాధ్యాయబృందం అభినందించారు. జాహ్నవికి ఎన్టీపీసీ సింహాద్రి యూనిట్ ఉన్నతాధికారులు రూ.30వేల నగదు బహుమతి అందించారు.



జాహ్నవికి నగదు బహుమతిగా బ్యాంకు చెక్కు అందజేస్తున్న ఎన్టీపీసీ ఉన్నతాధికారులు



అధ్యక్షా... బుల్లి ఎమ్మెల్యేలం!

స్టూడెంట్స్ అసెంబ్లీ- మాక్ అసెంబ్లీకి విద్యార్థుల ఎంపిక

ఏలూరు అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ దినోత్సవాన్ని (నవంబరు 26)పురస్కరించుకుని విద్యార్థుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీ సమావేశాలకు ఏలూరు జిల్లా నుంచి చిరు ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నారు. పాఠశాల, మండల, నియోజకవర్గస్థాయిల్లో 8వ తరగతి నుంచి 10వ తరగతివరకు బాలబాలికలకు ఇప్పటికే నిర్వహించిన వ్యాసరచన, ప్రసంగం, క్విజ్ పోటీల నుంచి టాప్-3 విజేతలను ఎంపికచేసి, వారి నుంచి లింగ సమానత్వం, అన్ని సామాజికవర్గాల సమీకరణాలను ప్రామాణికంగా తీసుకుని సమతూకం ఉండేలా అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరు చొప్పున స్టూడెంట్స్ అసెంబ్లీ - మాక్ అసెంబ్లీకి కార్యక్రమానికి తుదిగా గురువారం ఎంపిక చేశారు. ఈ క్రమంలో ఉమ్మడి పశ్చిమలో ప్రతి నియోజకవర్గం నుంచి ఒక్కొక్కరు చొప్పున మాక్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహించనున్నారు.

అసెంబ్లీ సమావేశాల మాదిరిగానే...

బుల్లి ఎమ్మెల్యేలుగా ఎంపికైన రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల విద్యార్థులంతా ఈ నెల 23న విజయవాడలోని లయోలా కళాశాలకు చేరుకోవాల్సి ఉంటుంది. వీరిని సంబంధిత పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు తీసుకెళ్తారు. వసతి సౌకర్యాలను ప్రభుత్వమే కల్పిస్తుంది. మరుసటిరోజు అమరావతి శాసనసభ సమావేశాల మందిరంలో బుల్లి ఎమ్మెల్యేలకు ఈ నెల 24, 25 తేదీల్లో శిక్షణ నిస్తారు. బాలురైతే ఎమ్మెల్యే మాదిరిగా హుందాగా కనబడేలా తెల్ల చొక్కా, ప్యాంటు ధరించాలి. బాలికలైతే సాంప్రదాయ సిద్ధంగా ఉండేలా చీరె ధరించాల్సి ఉంటుంది. శాసనసభలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యే స్థానాలకు కేటాయించిన సీట్లలోనే విద్యార్థి ఎమ్మెల్యేలను కూర్చోబెడతారు. ఈ రెండురోజుల్లో విద్యార్థులతో బాగా ప్రాక్టీస్ చేయిస్తారు. అసెంబ్లీ సమావేశంలో రోజువారీ నిర్వహించే బిజినెస్ కార్యకలాపాలైన క్వశ్చన్ అవర్, జీరో అవర్, బిల్లులను ప్రవేశపెట్టడం, వాటిపై చర్చలు, ఓటింగ్, డిబేట్, డిస్కషన్‌లు, కమిటీ రిపోర్టులు, సమావేశాల వాయిదావంటి అంశాలపైనా ప్రత్యక్ష అవగాహన పొందే అవకాశం ఉంటుంది. ఆయా బిల్లులపై ఎమ్మెల్యేల వాదోపవాదనలు, వ్యతిరేకతను తెలియజేయడం, బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, దానిపై చర్చ ప్రైవేటు బిల్లులు, వాకౌట్లు, తదితర విషయాలపై స్టూడెంట్ అసెంబ్లీలో తెలుసుకునే అవకాశం ఉంది. మాక్ అసెంబ్లీకి ఎంపికైన కొంత మంది విద్యార్థుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి..

బాలికా విద్యపై గళం విప్పుతా



బాలికావిద్యలో సాధికారతను సాధించడానికి అసెంబ్లీని వేదికగా చేసుకుని గళం వినిపిస్తా. పేదరికం నిర్మూలన, సమానత్వం, వివక్షతను రూపుమాపడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను శాసనసభ సమావేశంలో సొంతంగా తెలుసుకుంటా.

- గంధం లిఖిత, సుబ్బమ్మదేవి హైస్కూలు, ఏలూరు

ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుంది



అసెంబ్లీని ఇప్పటి వరకు సినిమాల్లోను, టీవీల్లో చూశా. అసెంబ్లీలో నేరుగా స్టూడెంట్ ఎమ్మెల్యేగా కూర్చోవడం చాలా సంతోషాన్ని కలిగించింది. ఈ రోజులు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

- గుత్తుల సత్య, పెన్నాడ హైస్కూల్, పాలకోడేరు

నీరు వృథా నివారించాలి



నియోజవర్గంలో మామిడిలో నాణ్యమైన ఉత్పత్తులను తీసుకురాటానికి రైతులకు ప్రత్యేక శిక్షణ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. నాలుగు మండలాల్లో చెరువులను అభివృద్ధి చేసి, వర్షా కాలంలో వృధాగా పోతున్న నీటిని చెరువులకు మళ్ళిస్తే, సాగు, తాగు నీరు అందటంతోపాటు, భూగర్భ జలాలు పెరుగుతాయి.

- బొట్ల గోపి నాగ చైతన్య, ముసునూరు

గౌరంగా భావిస్తున్నా



అసెంబ్లీలో మన నియోజకవర్గం తరుపున ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కల్గడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. నా జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకంగా ఉంటుంది.

- గురుప్రసాద్, జడ్పీ హైస్కూల్, పెదనిండ్రకొలను, నిడమర్రు

రైతులకు గిట్టుబాటు ధరపై ప్రస్తావిస్తా



మహిళలు, వృద్ధులపై దాడులు, అఘాయిత్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తా. విద్యఉపాధి కల్పించాలని డ్రెయినేజీ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తా. రైతులకు గిట్టుబాటు ధర కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తా.

- ఎస్ మణికంత, హైస్కూలు, దెందులూరు



ఆచంట ఐటీఐ కళాశాలలో మగ్గం వర్క్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పితాని

టెక్నికల్ కోర్సులకు మంచి డిమాండ్

సివిల్ కోర్సు చదివి ఉంటే దుబాయ్‌లో ఉద్యోగం ఇప్పిస్తా : ఎమ్మెల్యే పితాని

ఆచంట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): టెక్నికల్ కోర్సులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని దానికనుగుణంగా విద్యార్థులు సంబంధిత కోర్సులు చదివి మంచి ఉద్యోగం సాధించాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట ప్రభుత్వ ఐటీఐలో 2023-25 సంవత్సరంలో చదివి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పితాని అందజేశారు. టెక్నికల్ కోర్సు చదవడం ద్వారా ఉద్యోగంతో పాటు అవసరమైతే ఒక పరిశ్రమకు యజమానిగా అయ్యే అవకాశం కూడా ఉందన్నారు. ఐటీఐలో ప్రస్తుతం అన్ని కోర్సులకు డిమాండ్ ఉందన్నారు.ఐటీఐలో సివిల్ కోర్సు చదివిన విద్యార్థులకు దుబాయ్ పంపించి అక్కడ ఉద్యోగాలు ఇప్పించే ఏర్పాటు చేస్తానని విద్యార్థులకు తెలిపారు. కళాశాలలో మగ్గం ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇందుకూరి వెంకట సత్యనారాయణరాజు, ఎంపీపీ దిగుమర్తి సూర్య కుమారి, తహసీల్దార్ కనకరాజు, ఎంపీడీవో కృష్ణమోహన్, నెక్కంటి ప్రభాకరరావుతో పాటు కూటమి నేతలు విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు షోకాజ్ నోటీస్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆకివీడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : విద్యావ్యవస్థ మెరుగుపడేదెలా ? అనే శీర్షికన పాఠశాల సమయంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు బయట తిరుగుతున్నారని గురువారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. డీఈవో ఆదేశాల మేర ఎంఈవో-2 సీతారామయ్య మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో విచారణ చేసి హెచ్‌ఎంకు షోకాజ్ నోటీస్ ఇచ్చారు. పాఠశాలకు సంబంధం లేని హెచ్‌ఎం భార్య విద్యార్థులకు విద్యాబోధన చేయడాన్ని, బల్లలున్నా విద్యార్థులను కింద కూర్చోపెట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. నివేదికను డీఈవోకు పంపించారు.



బ్యాగ్‌లను పరిశీలిస్తున్న పోలీసులు..డ్రిల్‌లో భాగంగా అనుమానితుల గుర్తింపు

నరసాపురంలో సాగర్ కవచ్

నరసాపురం టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోలీసుల హడావుడి చూసి జనం కంగారు పడ్డారు. ప్రయాణికుల బ్యాగ్‌లు తనిఖీలు చేయడంతో తీరంలో ఏమైనా జరిగిందా..? ఉగ్రవాదులు చొరబడ్డారా.. ? అన్న అనుమానంతో ప్రజలు భయాందోళన చెందారు. తనిఖీలు ఎందుకంటూ పోలీసుల్ని ఆరా తీశారు. చివరికి ఇది సాగర్ కవచ్ అని తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల దేశంలో ఉగ్రవాదుల దాడులు ఎక్కువ అవ్వడంతో ప్రజల్ని ఏ విధంగా అప్రమత్తం చేయాలని దానిపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం, రోడ్డు మార్గం ద్వారా ఏదైనా దాడులు చేయడానికి ప్రయత్నిస్తే వారిని ఎలా పట్టుకోవాలన్న దానిపై సాగర్ కవచ్ అనే ఆపరేషన్ నిర్వహించారు. కోస్టుగార్డు, మెరైన్, పోలీసులు ఈ డ్రిల్ చేశారు. నరసాపురం, మొగల్తూరు తీర ప్రాంతాల్లో, పట్టణంలోని బస్టాండ్, పంటిరేవు, టెంపుల్ ల్యాండ్, ప్రభుత్వ ఆస్పత్రిలో తనిఖీలు నిర్వహించారు.బస్టాండ్ వద్ద డ్రిల్‌లో భాగంగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ డ్రిల్‌లో అంతర్వేది సీఐ నవీన్ నర్సింహమూర్తి, మెరైన్ ఎస్సై సోమశేఖర్‌రెడ్డి, ఏఎస్సై ఫాతిమా సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లులో జోరుగా అడవి పంది మాంసం విక్రయాలు



బంధించిన అడవి పంది (ఫైల్)

పాలకొల్లు టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో అడవి పంది మాంసం విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. వన్యప్రాణ సంరక్షణ చట్టాన్ని తుంగలో తొక్కి అడవిపంది మాంసం అమ్మకాలు చేస్తున్నారు. కొయ్యలగూడెం, రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతం నుంచి వేటగాళ్ళు అడవి పందులను బంధించి వాటి ఫోటోలను పెట్టి, ఆ ప్రాంతంలోనే కాల్చి కవర్లలో ప్యాక్‌చేసి ఆర్డర్లపై పాలకొల్లు పరిసర ప్రాంతాలకు రవాణా చేస్తు న్నారు. అడవి పంది మాంసం ఇష్టపడేవారు కిలో రూ550 చొప్పన కొను గోలు చేస్తున్నారు. వన్యప్రాణ సంరక్షణ చట్టంలో అడవి పందిని వేటాడటం చట్టరీత్యా నేరం. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. ఇటీవల పాలకొల్లులో కొంగలు,నత్త కొట్టు, తుపాకీతో వేటాడుతున్న ఒక వ్యక్తిని అటవీ శాఖాధికారులు అదుపులోకి తీసుకుని కోర్టు ద్వారా రిమాండ్‌కు పంపించారు.

గ్రంథాలయాలు విజ్ఞానాన్నిస్తాయి

బాలనటుడు బుల్లిరాజు



ఆకివీడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పిల్లలను గ్రంథాలయాలకు పంపిస్తే విజ్ఞానాన్ని పెంపొందించుకుని భావి భారత పౌరులుగా వెలుగొందుతారని సినీ బాల నటుడు బుల్లిరాజు అన్నారు.జాతీయ గ్రంథాలయాల 58వ వారోత్సవాల ముగింపు సందర్భంగా మాదివాడ గ్రంథాలయంలో గురువారం ఆదర్శ లయన్స్‌క్లబ్ ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధ్యాత్మికత భోదిస్తే సంస్కృతి సంప్రదాయాల వైపు పయనిస్తారన్నారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దాసరి వెంకట సత్యనారాయణ, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు, గ్రంథాలయ అధికారి పార్వతి, చెస్ కోచ్ నరేష్ తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ గురుకుల పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు గెస్ట్ లెక్చరర్లు పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వీరికి ప్రభుత్వం మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో పస్తులు ఉండాల్సి వస్తున్నది. జీతాలు చెల్లించాలంటూ జిల్లా, రాష్ట్ర ఎస్సీ గురుకుల కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం మాత్రం శూన్యం.

జీతాల్లేవ్ !



మూడు నెలలుగా గురుకుల గెస్ట్ లెక్చరర్ల అవస్థలు

జిల్లా వ్యాప్తంగా 90 మంది టీచర్లు, 60 మంది సిబ్బంది విధులు
అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు
ఎలా బతకాలంటూ ఆవేదన



నరసాపురం రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర వ్యాప్తంగా 190 గురుకుల పాఠశాలలో సుమారు 1900 మంది అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు గెస్ట్ లెక్చరర్స్ కూడా పని చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 11 గురుకుల పాఠశాలల్లో 90 మంది గెస్ట్ టీచర్లు, 90 మంది వరకు సిబ్బంది పని చేస్తున్నారు. విద్యార్థులకు చదువు చెప్పడం, ప్రత్యేక క్లాస్‌లు తీసుకోవడంతో పాటు వారికి ఏమైనా ఇబ్బందులు వస్తే వీరే దగ్గరుండి తీసుకెళ్లి వారి తల్లితండ్రులకు అప్పగిస్తారు. ఉదయం 7.45 నుంచి రాత్రి 9 గంటల వరకు గురుకుల పాఠశాలల్లో విధులు నిర్వహిస్తుంటారు. గెస్ట్ లెక్చరర్స్‌కు నెలకు రూ.19 నుంచి 24 వేలు, మెస్ సిబ్బందికి రూ.10 నుంచి రూ.15 వేల వరకు జీతాలు ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే మూడు నెలల నుంచి బిల్లులు రాకపోవడంతో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

యువగళం యాత్ర, సీఎం చంద్రబాబు సభల్లో అవుట్ సోర్సింగ్ సమస్యల్ని చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గురుకుల పాఠశాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టీచర్లు, సిబ్బంది జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగానే సిబ్బందికి రూ.24 వేలు, మెస్ వర్కర్లకు రూ.10 నుంచి రూ.15 వేలు చొప్పున అందిస్తున్నది. మూడు నెలల నుంచి జీతాలు పెండింగ్ పడటంతో జిల్లా అధికారులకు, మంత్రులకు, కార్యదర్శులకు వినతిపత్రాలు ఇస్తూనే వచ్చారు. కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. అధికారుల వద్దకు వెళ్లితే నిధులు లేవు.. బిల్లులు రావడం లేదని చెబుతున్నారు. టెక్నికల్ ఇబ్బందులు ఉన్నాయని అందుకే పెండింగ్ పడ్డాయని చెబుతున్నారు.బిల్లులు ఎప్పుడు పడతాయోనని అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు.

• బిల్లులు రాలేదని చెబుతున్నారు



మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదు. అనేక మార్లు అధికారుల చుట్టూ తిరిగాం. ఎప్పుడెళ్లినా బిల్లులు రాలేదని, నిధులు విడుదల కాలేదని చెబుతున్నారు. జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి పెండింగ్ జీతాలు ఇప్పించాలని విన్నవిస్తున్నాం.

-రాంబాబు, గెస్ట్ టీచర్, ఎల్‌బీ చర్ల

• ఉద్యోగ భద్రత కల్పించాలి



గురుకుల పాఠశాలల్లో రోజుంతా గెస్ట్ టీచర్ల కింద పని చేస్తున్నారు. పనికి తగ్గ జీతం ఇవ్వడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడం వల్ల పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి.జీతాలు ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలి. లేనిపక్షంలో ఉద్యమిస్తాం.

-ఆహ్వానం, ఎస్సీ గురుకుల పాఠశాలల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

చిన వెంకన్న ఆలయ పారిశుధ్య కార్మికుల ఇక్కట్లు



ద్వారకాతిరుమల శివాలయం వద్ద పారిశుధ్య పరిస్థితులు

ద్వారకాతిరుమల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి ఆలయంలో వివిధ విభాగాల్లో పద్మావతి హాస్పిటాలిటీ ఫెసిలిటీస్ మేనేజ్ మెంట్ సర్వీసు సంస్థ కింద పనిచేస్తున్న కార్మికులకు గత నెల జీతం ఇంకా అందకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి.. గత నెల అక్టోబరు నుంచి ఈ సంస్థ ఆలయంలో విధులు నిర్వర్తిస్తోంది. అంతకు ముందున్న కాంట్రాక్టర్ సంస్థ సెవెన్ హిల్స్ మేనేజ్ మెంట్ పనిచేస్తున్న సమయంలో 132 మంది కార్మికుల నిర్వహణకు నెలకు రూ.18.29 లక్షలకు టెండర్ ద్వారా హక్కు దక్కించుకున్నారు. అయితే ప్రస్తుత కాంట్రాక్ట్ సంస్థ నెలకు సుమారు రూ.54 లక్షలతో హైజెనిక్ శానిటేషన్ చేస్తామని టెండర్ ద్వారా హక్కు పొందారు. ఇంత వరకూ హైజెనిక్ శానిటేషన్ చేస్తున్న దాఖలాలు ఎక్కడా కన్పించడం లేదంటూ స్థానికులు అంటున్నారు. ఈక్రమంలో వివిధ విభాగాల్లో దాదాపు 200 మంది కార్మికులు, 18 మంది సూపర్వైజర్లు పని చేస్తున్నారు. ప్రతీ కార్మికునికి నెలకు రూ.10,500 జీతం ఇవ్వాల్సి ఉంది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సైతం ఇంకా ఇవ్వలేదని చెబుతున్నారు. ప్రతీ నెల మొదటి వారంలో జీతాలు వేయాల్సి ఉండగా ఆ ఊసే ఎత్తడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంస్థ మేనేజర్ ప్రవరాఖ్య వివరణ ఇస్తూ కొందరి కార్మికులు బ్యాంక్ అకౌంట్స్ వివరాలివ్వలేదని మరికొందరి కార్మికుల ఆధార్ కార్డులు లింక్ అవలేదని అందువల్ల కాస్త ఆలస్యం అయిందన్నారు.

కేబుల్ వర్క్ కూలీలమని చెప్పి భవనం అద్దెకు ..



మావోయిస్టులు అద్దెకు తీసుకున్న భవనం ఇదే

ఏలూరు క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : జియో కేబుల్ వర్క్ పనులు చేసేందుకు వచ్చామని ఇంటి యజమానికి చెప్పి ఏలూరులో కొద్ది రోజులుగా ఇంటిని అద్దెకు తీసుకుని మావోయిస్టులు తలదాచుకున్నారు. జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప శివకిషోర్ ఆధ్వర్యంలో గ్రేహౌండ్స్ దళాలు, పోలీసులు ఈనెల 18వ తేదీన ఏలూరు మినీబైపాస్ రోడ్డు కెకెఆర్ గ్రీన్‌సిటీలోని వడ్లపూడి ఆచార్యులు భవనంపై దాడి చేశారు. భవనంలో ఉన్న 15 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. పోలీసుల దర్యాప్తులో పలు విషయాలు తెలిశాయి. కొంత తెలుగు భాష వచ్చిన మహిళ, ఒక పురుషుడు కలిసి ఏలూరు నగరంలో సంచరించి రహదారికి అనువుగా ఉన్న ప్రదేశాన్ని ఎంపిక చేసినట్లు తెలిసింది. నూతనంగా అపార్టుమెంట్లు, భవనాలు గ్రీన్‌సిటీలో నిర్మాణం అవ్వడం, ఆ ప్రాంతాలకు చెందిన కూలీలు ఉండడంతో వారిని కూడా పరిచయం చేసుకున్నట్లు తెలిసింది. ఓ హోటల్ వద్ద పరిచయం అయిన వ్యక్తి ద్వారా ఆ భవనంపై భాగాన్ని నెలకు రూ.10 వేలు అద్దె చెల్లించే విధంగా ఒప్పందం కుదుర్చుకుని గత నెల 26న వీరు ఇంట్లో దిగినట్లు చెప్తున్నారు. ఆ భవనం ఏలూరులోని ఒక కార్పొరేట్ కళాశాల సీఈవోగా పనిచేస్తున్న వ్యక్తిదని గుర్తించారు. ఇంట్లో నుంచి ఇద్దరు మాత్రమే బయటకు వచ్చేవారని, అల్పాహారం, ఆహార పదార్థాలు, కావాల్సిన వస్తువులు తీసుకువెళ్ళేవారని చుట్టుపక్కలవారు చెప్తున్నారు. రాత్రి వేళ రెండు గంటల వరకు లైట్లు వెలిగేవని, శబ్దాలు వచ్చేవని చెప్తున్నారు. చుట్టుపక్కల పోలీసు విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది నివాసాలు ఉన్నప్పటికి కూడా వారి కూడా అనుమానం రాకుండా తగిన జాగ్రత్తలను తీసుకున్నారు. వీరికి ఆ ఇల్లు అద్దెకు ఇవ్వడానికి ఎవరు మధ్యవర్తిత్వం వహించారో, వారిని ఎలా పరిచయం చేసుకున్నారనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజను కలిసి జిల్లా సమస్యలు వివరించిన జడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ



ఏలూరుసిటీ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్‌లోని రహదారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతులకు నిధులు కేటాయించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజను కోరారు. గురువారం కమిషనరేట్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను చర్చించారు. జిల్లాలోని సత్యసాయి సీపీడబ్ల్యు పథకాలకు సంబంధించి మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఆ పథకాలకు సంబంధించి విద్యుత్ బిల్లులు రీయంబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. నాన్ ప్రొవిజనైజ్డ్ పెన్షనర్స్‌కు పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. అక్టోబరు 2022 నుంచి జడ్పీటీసీల గౌరవవేతనం పెండింగ్‌లో ఉందని నిధులు విడుదల చేయాలని కోరారు. గ్రామీణ తాగునీటి చెరువులకు ఫెన్సింగ్, ఇన్‌లెట్, అవుట్ లెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయానికి అక్కౌంట్స్ అధికారి, సీనియర్ అసిస్టెంట్లు పోస్టులు మంజూరు చేయాలన్నారు. ఈ పోస్టులకు బదులుగా జిల్లా పరిషత్‌లో సమాన సంఖ్య గల పోస్టులను సరెండర్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ అంశాలను శ్రద్ధగా విని సంబంధిత శాఖలతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారని పద్మశ్రీ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఉద్యోగి మృతి



కారం రామారావు (ఫైల్‌ఫొటో)

బుట్టాయగూడెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): బుట్టాయగూడెం-కన్నాపురం ప్రధాన రహదారిలో పద్మవారిగూడెం కాలువ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయం ఉద్యోగి పూనెం రామారావు (30) మృతి చెందాడు. రెడ్డిగణపవరానికి చెందిన రామారావు పోలవరం మండలంలోని సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. ధర్మగూడెం సచివాలయం నుంచి ఇటీవలే ఆయన పోలవరం మండలానికి బదిలీ అయ్యాడు. విధులు ముగించుకుని బుధవారం రాత్రి ఇంటికి వస్తుండగా పద్మవారి గూడెం కాలువ వద్ద ఆగి వున్న ట్రాక్టరును ఢీకొట్టడంతో రామారావు అక్కడికక్కడే మరణించాడు. ఒక్కగానొక్క కొడుకు చనిపోవడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. మృతునికి భార్య రామలక్ష్మీ, ఒక పాప ఉండగా భార్య బుట్టాయగూడెం పోలీస్ స్టేషన్‌లో హోమ్‌గార్డుగా పనిచేస్తున్నారు. ఎస్సై దుర్గా మహేశ్వరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య కేసులో వైద్యుడి అరెస్ట్

భీమవరం క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : భీమవరం పట్టణంలో చెందిన ఒక ప్రముఖ కళాశాలలో చదివే విద్యార్థిని ఈనెల 12వ తేదీన తాను ఉంటున్న రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. హైదరాబాద్‌కు చెందిన నిమ్మల హేమవర్షిణి ప్రేమ వ్యవహారంలో విఫలం కావడంతో ఆత్మహత్య చేసుకున్నట్లుగా మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నెల్లూరుకు చెందిన వైద్యుడు చిట్టమూరి నవీన్ (నవీన్‌రెడ్డి) అనే వ్యక్తిని ఈ నెల 19వ తేదీ రాత్రి హైదరాబాద్‌లో అరెస్ట్ చేసినట్లు భీమవరం రూరల్ ఎస్ఐ వీర్రాజు తెలిపారు. అతనిని గురువారం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లుగా ఎస్ఐ తెలిపారు.

రైలు ప్రమాదంలో ఒకరి మృతి

భీమవరం క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : పట్టాలు దాటుతున్న వ్యక్తిని రైలు ఢీకొన్న ప్రమాదంలో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్టు భీమవరం రైల్వే జీఆర్‌పీ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. కైకలూరు రైల్వే స్టేషన్ హోం సిగ్నల్ వద్ద గురువారం సుమారు 50 నుంచి 60 సంవత్సరాలు మధ్య గల వ్యక్తి పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. తెలుపు రంగు షర్ట్, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిసినవారు ఉంటే 9908448729 నంబర్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

యలమంచిలి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొడ్డిపట్ల గ్రామానికి చెందిన కొప్పాడి భాగ్యలక్ష్మి ఈనెల 15 నుంచి కనిపించకుండా పోవడంతో గురువారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.గుర్రయ్య తెలిపారు. భాగ్యలక్ష్మి ఈనెల 15వ తేదీ సాయంత్రం పంటినొప్పి వస్తోంది ట్యాబ్‌లెట్లు తెచ్చుకుంటానని చెప్పి బయటకు వెళ్లి ఎంతసేపటికీ తిరిగిరాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల, గ్రామంలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం రూరల్, నవంబరు 20, (ఆంధ్రజ్యోతి) : తండ్రి మందలించాడని కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన కాకి సర్వశెట్టికి ఇద్దరు కుమారులు. వీరికి ఇదే గ్రామంలో కిరాణా దుకాణం ఉంది. అయితే రోజు విడిచి రోజు చిన్నకుమారుడు ఉమామహేశ్వర కుమార్ (35) జంగారెడ్డిగూడెం వచ్చి సరుకులు కొనుగోలు చేస్తూ ఉంటాడు. ఇదే క్రమంలో ఈనెల 17వ తేదీన సరుకులు కొనుగోలు చేసేందుకు రూ.20 వేలు తీసుకుని వస్తుండగా అంత డబ్బు ఎందుకని తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపం చెంది మరుసటి రోజు కొంగువారిగూడెం ఎర్రకాలువ జలాశయంకు వెళ్లి జలాశయంలో దూకినట్టు పోలీసులు తెలిపారు. గురువారం స్థానికులు ఎర్రకాలువలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. లక్కవరం ఎస్ఐ జబీర్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడికి మానసిక పరిస్థితి సరిగ్గా ఉండదని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైం కార్నర్

మోటారు సైకిల్ చోరీ.. కేసు నమోదు

పెదపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : తన ఇంటి ముందు నిలిపి వుంచిన మోటారుసైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారంటూ పెదపాడు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బొడ్డు గోవిందరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 17వ తేదీన ఏపీ 40సీఎం 2038 నెంబరు గల స్పాటెండ్ కలర్ మోటార్ సైకిల్‌ను ఇంటి ఎదురుగా మెయిన్ రోడ్డుపై పార్క్ చేసి మరుసటి రోజు ఉదయం చూసేసరికి కన్పించలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఎస్సై కట్టా శారదా సతీష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమృత హోటల్‌పై దాడి

తొమ్మిది సబ్సిడీ గ్యాస్ సిలెండర్లు స్వాధీనం



ఏలూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా విజిలెన్స్ ఎస్పీ నాగేశ్వరరావుకు వచ్చిన సమాచారం మేరకు ఏలూరు నగరంలో శాంతినగర్ మెయిన్ రోడ్డులో అమృత హోటల్‌పై అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. హోటల్ మేనేజర్ బంకపల్లి దుర్గాప్రసాద్‌ను ప్రశ్నించగా వ్యాపారానికి సబ్సిడీ గ్యాస్ సిలెండర్లు 9 వాడుతున్నట్లు గుర్తించారు. ఈ తనిఖీల్లో 24 వేల 415 విలువ కలిగిన 9 సిలెండర్లను స్వాధీనం చేసుకుని, యజమాని బంకపల్లి దుర్గాప్రసాద్‌పై నిత్యావసరాల చట్టం కింద కేసు నమోదు చేశారు. దాడుల్లో విజిలెన్స్ ఎస్ఐ నాగరాజు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖాధికారులు పాల్గొన్నారు.

ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దాడి

బంగారు నగలు చోరీ



వృద్ధురాలి నుంచి వివరాలు తీసుకుంటున్న పోలీసులు

ఏలూరు క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై ఒక మహిళ, ఒక యువకుడు వెనుక వైపు నుంచి ఇంట్లోకి ప్రవేశించి ఆమెపై దాడి చేసి బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. వరుసకు మనుమడు అతని భార్య వచ్చి చూసి వెంటనే ఆమెను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టూటౌన్ ఎస్ఐ మధు వెంకట రాజా, ఏఎస్ఐ బండారు నానిలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతం శివగోపాలపురానికి చెందిన పురం సామ్రాజ్యం (75)కు భర్త 25 ఏళ్ల క్రితం మరణించాడు. ఆమెకు సంతానం లేదు. అప్పటి నుంచి ఆమె ఒంటరిగానే ఉంటూ పెన్షన్ సొమ్ములతో సొంత ఇంటిలోనే జీవిస్తున్నది.ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం ఆమె వంట చేసుకుంటు ఉండగా వెనుకవైపు నుంచి చీర కట్టుకున్న ఒక మహిళ, ప్యాంటు షర్టు వేసుకుని ఒక యువకుడు ఇంట్లోకి ప్రవేశించి ఆమె తలను గ్యాస్ బండకేసి కొట్టాడు. అరిస్తే చంపివేస్తామని బెదిరించి ఆమె మెడలో ఉన్న బంగారు నాంతాడు, చెవులకు ఉన్న దిద్దులను అపహరించుకుపోయారు. వారు కొట్టిన దెబ్బకు ఆమె స్పృహతప్పి వంటగదిలోనే పడిపోయింది. గురువారం మధ్యాహ్నం ఆమె బంధువులు వరుసకు మనుమడు అయిన ఉపేంద్ర, అతని భార్య వచ్చి ఎంత తలుపుకొట్టినా తీయకపోవడంతో వెనుకవైపు నుంచి వచ్చి చూశారు. వంటగదిలో ఆమె పడిపోయి ఉంది. వెంటనే ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నది. టూటౌన్ సీఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ , ఏఎస్ఐలు ఆసుపత్రికి వచ్చి బాధితురాలి నుంచి వాంగ్మూలం నమోదు చేశారు. కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన మహిళ, యువకుని కోసం గాలింపు చేపట్టారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

బస్టాండ్లలో చోరీలు..దొంగలు అరెస్ట్

రూ. 15 లక్షల విలువైన బంగారం స్వాధీనం

భీమవరం క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బస్టాండ్‌లే టార్గెట్‌గా చేసుకుని బస్సు ఎక్కే వారి నుంచి నగదు, బంగారం దోచుకుంటున్న ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్లు పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరం టిడ్కో కాలనీకి చెందిన కణితి ఆంజనేయప్రసాద్ ఒక బంగారం తయారీదారుడి వద్ద గుమస్తాగా పని చేస్తున్నాడు. అయితే ఈ నెల 17వ తేదీన నరసాపురంలో ఉన్న ఒక బంగారం దుకాణానికి వడ్డాణం (125 గ్రాములు), ఆరు లాకెట్లు (10 గ్రాములు) వాటి విలువ రూ. 15 లక్షలు తీసుకుని వెళ్ళేందుకు భీమవరం బస్టాండ్‌కు వెళ్ళాడు. అక్కడ బస్సు ఎక్కే సమయంలో అతను జేబులో ఉన్న వడ్డాణం, లాకెట్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడంతో వెంటనే చూసుకుని భీమవరం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ నాగరాజు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇద్దరు వ్యక్తులు బంగారాన్ని దొంగిలించినట్లుగా గుర్తించారు. ఏలూరు జిల్లా నూజివీడు కొత్తపేటకు చెందిన బంక్రు కుమార్, నూజివీడు అజరాయిపేటకు చెందిన మలుగు మాటి సుభాష్ అనే ఇద్దరు దొంగిలించినట్లుగా నిర్ధారించుకున్నారు. వెంటనే వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 125 గ్రాముల బంగారు వడ్డాణం, 10 గ్రాముల లాక్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 48 గంటల్లో కేసును ఛేదించి బంగారాన్ని రికవరీ చేసిన సీఐ నాగరాజు, ఎస్ఐ మోహన్ వంశీ, హెడ్ కానిస్టేబుల్ ఏహోసువా, కానిస్టేబుళ్ళు రామకృష్ణ, శ్రీనులను ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వి.భీమారావు (అడ్మిన్), స్పెషల్ బ్రాంచ్ సీఐ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

పశ్చిమలో మావోయిస్టుల ప్రభావం లేదు

పశ్చిమ గోదావరి జిల్లాలో ఎటువంటి మావోయిస్టుల ప్రభావం లేదని, రాష్ట్ర పోలీసులు ఇప్పటికే సుమారు 50 మందిని మావోయిస్టులను, అలాగే సానుభూతి పరులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటిలెజెన్స్ స్పెషల్ బ్రాంచ్ నిఘా వర్గాల ఆధ్వర్యంలో జిల్లా అంతటా అనుమానితులపై నిఘా పెట్టామన్నారు.

112కు డయల్.. సకాలంలో స్పందించిన కానిస్టేబుల్

ఏలూరు క్రైం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏలూరు ఆదివారపుపేట ఏటిగట్టు ప్రాంతానికి చెందిన సేశెట్టి దుర్గా సత్యవతి కుమారుడు భరత్ ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ వద్ద మూడో నెంబర్ ట్రాక్ పైకి ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్లాడు. అతడి తల్లి వెంటనే 112కు కాల్ చేసి సమాచారమిచ్చింది. సకాలంలో స్పందించిన కానిస్టేబుల్ వి.సతీష్ అక్కడకు చేరుకుని ఆ యువకుడిని తీసుకువచ్చి కౌన్సిలింగ్ చేసి తల్లి తండ్రికి అప్పగించారు. సకాలంలో స్పందించి కుమారుడిని రక్షించిన సతీశ్‌కు ఆ తల్లి కృతజ్ఞతలు తెలిపింది.

ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ సైన్సెస్ వాలీబాల్ మహిళా జట్టు ఎంపిక

ఏలూరు రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వాలీబాల్ మహిళా జట్టు ఎంపిక పోటీలు బుధవారం ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాల మైదానంలో నిర్వహించారు. ఎంపికైన వీరంతా 15 నుంచి 19 చెన్నైలో జరిగే యూనివర్సిటీ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు. యామిని, కెజెఎల్ఎస్ అనిల, ఎం.వేదకృష్ణ, డి.సృజన వర్మ, హేమలత, సాయి, జ్యోతిర్మయి, గ్రీష్మా, కరిష్మా, అఫ్రీన్, భార్గవి, జి.సిరి, కె.నవ్య గీతిక. స్టాండ్‌బైగా నాగశ్రీవల్లి, డి.సంజన, ఎం.శివజ్యోత్స్న, కె.నిఖిత, శ్రీనియా, వినూష ఎంపికయ్యారు.

రమేశ్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా

ఏలూరుటూటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): విధుల్లో ఉండగానే ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన నగర పాలక సంస్థ డ్రైవర్ సి.హెచ్. రమేశ్ కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం అందజేస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి హామీ ఇచ్చారు. రమేశ్ భౌతికకాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే చంటి సందర్శించారు. రమేశ్ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. అతని భార్యకు అప్కాస్ ఉద్యోగం ఇప్పిస్తామన్నారు.ప్రభుత్వం తరఫున ఇల్లు నిర్మించి పిల్లల బాధ్యత చూసుకుంటామని హామీ ఇచ్చారు. భౌతికకాయాన్ని నగర పాలక సంస్థ కార్యాలయం వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్ పాల్గొన్నారు.

నేడు క్లీన్ అండ్ గ్రీన్

పెదవేగి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పచ్చదనం- పరిశుభ్రత(క్లీన్ అండ్ గ్రీన్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెదవేగి మండలం దుగ్గిరాలలో భారీ ఎత్తున కార్యక్రమం చేపట్టారు. ఉదయం 7 నుంచి సాయంత్రం వరకు నిరంతరాయంగా ఈ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాల, వట్లూరు, దెందులూరు, చాటపర్రు గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, పరిశుభ్రతలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. దుగ్గిరాలలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి పాల్గొంటారని తెలిపారు. ఇది నిరంతరాయంగా జరిగే కార్యక్రమమని, ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఈకార్యక్రమం చేపట్టామన్నారు.

సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు అర్బన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):సామాజిక మాధ్యమాలను సరైన రీతిలో వినియోగించక పోవడం వల్లే పలువురు క్రిమినల్స్‌గా మారిపోతున్నారని, అందుకే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ(అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు సూచించారు. గురువారం సీఆర్ఆర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చదువుకునే దశలో విషయ పరిజ్ఞానం కలిగి ఉంటే మంచి జీవన విధానానికి బాటలు వేసుకోవచ్చన్నారు. యూజీ, పీజీ కళాశాలల కరస్పాండెంట్లు డాక్టర్ విష్ణుమోహన్, కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రామరాజు, డైరెక్టర్ యలమర్తి బాబు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఏఎస్పీని కళాశాల ప్రతినిధులు సత్కరించారు.

నాట్యాచార్య హేమ సుందర్‌కు సప్పా ఎక్సలెన్సీ అవార్డు



ఏలూరు రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కూచిపూడి నాట్య రంగానికి విశిష్ట సేవలందిస్తున్న నాట్యాచార్య దువ్వి హేమసుందర్‌ను సప్పా జాతీయ పుర స్కారానికి ఎంపిక చేశారు. రాజమండ్రి నగరానికి చెందిన నటరాజ నిత్యనికేతన్ నిర్వాహకుడు కళారత్న సప్పా దుర్గాప్రసాద్ ఈ పురస్కారాలు అందిస్తున్నారు. ఈ నెల 23న రాజమండ్రి సంహిత కన్వెన్షన్ హాల్లో జరిగే వేడుకలో అవార్డు అందుకోనున్నట్టు హేమసుందర్ తెలిపారు.హేమసుందర్‌ను మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, మనోహర్ గోపాల్ లునాని, కానాల శ్రీనివాస్, లయన్స్ ప్రముఖులు వి.మురళి మోహనరావు, డాక్టర్ డి.సుబ్బారావు, మానవత నాయకులు మారుబోయిన కోటేశ్వరరావు, ఆలపాటి నాగేశ్వరరావు, అడుసుమిల్లి నిర్మల, కళాకారుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు అంబికా రాజా అభినందించారు.

పొరుగువారి హక్కుల దేశవ్యాప్త ఉద్యమం

ఏలూరు రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): జమాతే ఇస్లామీ హింద్ (జెఐహెచ్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 'పొరుగువారి హక్కుల ఉద్యమాన్ని' శుక్రవారం నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు జెఐహెచ్ ఏలూరు శాఖ అధ్యక్షులు మొహ్మద్ నయీముల్లా తెలిపారు. కుచించుకుపోతున్న మానవ సంబంధాలు పెంపొందించేందుకు,ఏకాంత జీవితానికి అలవాటు పడుతున్న ప్రజల్లో పరస్పర సహకారాన్ని పెంచడానికి ఈ ఉద్యమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కుల, మతాలకతీతంగా ఈ ఉద్యమం చేపట్టనున్నట్టు తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు

ఏలూరు రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏపీఎస్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తుందని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం అమలు, రవాణా రంగంలో ఆర్టీసీ సేవలను వివరించారు. ఆర్టీసీకి జోనల్ చైర్మన్‌గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు వీరంకి అంజిత్ కుమార్(పండు), నాయకులు రెడ్డి గౌరీశంకర్, ఏలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ జంగం కృపానందం, మీడియా ఇంచార్జీ జనసేన రవి, సానాసి వెంకటరమణ, వేగి సత్యనారాయణ పాల్గొన్నారు.

కళాకారులంతా ఐక్యంగా ఉండాలి

కొయ్యలగూడెం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కళాకారులంతా ఐక్యంగా ఉండాలని టీడీపీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి కోరారు. ఈ మేరకు గురువారం ఆమెకు అబ్దుల్‌కలాం సేవారత్న అవార్డును కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణబాబు ఆమెకు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని ప్రతీఒక్కరు సభ్యత్వం పొంది బీమా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ఆమెను ఘనంగా సత్కరించారు.

ఉచిత వైద్యసేవకు సొమ్ములు వసూళ్లు

(5వ పేజీ తరువాయి)

వాపసు ఇచ్చేయడంతో నిబంధనల ఉల్లంఘన జరగలేదని ప్రకటించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద నమోదైన ప్రతీ నెట్‌వర్క్ ఆసుపత్రిలో నగదు రహిత ఉచిత వైద్యసేవలు అందరికీ అర్థమయ్యేలా ఫ్లెక్సీ బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు.రోగి డిశ్చార్జి అయిన తర్వాత మందులు, రవాణా చార్జీలు ఇవ్వాల్సిందేనన్నారు. వైద్యసేవలు, చికిత్సలు నిరాకరణ, డబ్బుల వసూలు, తదితర సమస్యలు తలెత్తితే నేరుగా రోగులనే విచారిస్తామన్నారు. ఇక మీదట తాను నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడించారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ అమృతం, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్‌సతీష్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు పాల్గొన్నారు.

రూ.216 కోట్లు

(5వ పేజీ తరువాయి)

బ్యాంకులకు చెందిన బ్రాంచిల్లో వినియోగంలో లేని ఆరు లక్షల 50 వేల 409 అకౌంట్లలో రూ.110 కోట్లు వరకు ఉంటుంది. వీటిని దాదాపు పదేళ్ల నుంచి వినియోగించడం లేదు. గత నెల నుంచి బ్యాంకు ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతాల్లో నిలిచిపోయిన సొమ్ముల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు రూ.మూడు కోట్ల వరకు ఖాతాదారులకు తిరిగి చెల్లించినట్టు ఏలూరు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి.నీలాద్రి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ప్రస్తుతం బ్యాంకు ఖాతాల్లో నిలిచిపోయిన సొమ్ములు తీసుకోవడా నికి ఏ ఏ ధ్రువపత్రాలు అందజేసి తీసుకోవాలో ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు ఖాతాదారుడు చనిపోయి లావాదేవీలు నిలిచిపోతే ఆ సొమ్ము నామినీకి అందజేస్తారు. ఒకవేళ నామినీ లేని పక్షంలో కుటుంబ ధ్రువ పత్రం(ఫ్యామిలీ సర్టిఫికేట్) అందజేసి ఆ సొమ్ములను తిరిగి తీసుకునే అవకాశం కల్పించారు.

ఇదేం న్యాయం!

(5వ పేజీ తరువాయి)

గోప్యంగా ఉంచడం కొసమెరుపు.

ఆ పదిమంది సేఫ్ : నిధులు దుర్వినియోగంలో ఏలూరు డిపోలో పనిచేసిన అధికారులపై విచారణలు లేవు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొన్న 14 మందిలో 10 మంది దాదాపుగా రూ.50 లక్షల వరకు స్వాహా చేసిన మొత్తాలను తలో 5,10, 12 లక్షల చొప్పున ఆర్టీసీ బంకు అక్కౌంట్‌లో ఇటీవల జమ చేసినట్టు చెబుతున్నారు. ఇలా కట్టిన వారిలో కార్గో, డిపోల్లో పనిచేసిన డివిజన్ స్థాయి అధికారులు ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా సస్పెండైన నలుగురిలో ఒకరే ఎక్కువ మొత్తాలను పక్కదారి పట్టించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు విచారణలో ఎవరెంత అవినీతికి పాల్పడ్డారు? తప్పు చేసిందెవరో..? తేల్చకుండానే కేసును క్లోజ్ చేసే దిశగా పావులు కదుపుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఆర్టీసీ డిపో ముందు నేడు ధర్నా : ఉద్యోగులను బలి పశువులను చేస్తూ సస్పెండ్ చేయడంపై నిరసన గళమెత్తేందుకు ఆర్టీసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి శుక్రవారం డిపో ముందు ఆందోళన చేయాలని నిర్ణయించాయి. ఇందులో దళిత సంఘాల నేతలు పెద్ద ఎత్తున ఉద్యమించే దిశగా అడుగులు వేస్తున్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



బహుమతులందిస్తున్న లింగపాలెం ఎంఈవో

పెదవేగి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): వ్యక్తి ఉన్నత లక్ష్యం దిశగా అడుగేయడానికి గ్రంథాలయాలు దోహద పడతాయని పెదవేగి తాతా శ్రీరామ్మూర్తి అన్నారు. పెదవేగిలోని శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకుని ఉన్నతశిఖరాలను అధిరోహించాలన్నారు. సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ, లక్ష్మీపురం ఎంపీయూపీ పాఠశాల హెచ్ఎం పి.రమేష్, పశుసంవర్ధకశాఖ విశ్రాంత ఉద్యోగి కంచెన మోహనరావు, తాతా యశ్వంత్, గ్రంథపాలకుడు చిట్టూరి గంగాధరరావు పాల్గొన్నారు.

● లింగపాలెం: లింగపాలెం మండలంలో లింగపాలెం, ధర్మాజీగూడెం గ్రంథాలయాలలో గత వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయవారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. లింగపాలెం మండల ఎంఈవో దుర్గారావు, ధర్మాజీగూడెం ఏఎస్ఐ వి.వి.రాంబాబు, సొసైటీ చైర్మన్ మోరంపూడి మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందించారు. గ్రంథాలయాదికారులు సీహెచ్ వెంకట రమణ, లతీఫ్, గారపాటి బుజ్జయ్య, పువ్వుల ఆంజనేయులు, బీవీఎస్ఎన్ ప్రకాశరావు, బి రాంబాబు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చాటపర్రు శాఖా గ్రంథాలయంలో అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసవర్మ, రిటైర్డ్ లైబ్రేరియన్ దొడ్డపనేని రాధాకృష్ణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, టీకేయంయు మండల కార్యదర్శి పి పెంటయ్య, లిటిల్ ఫ్లవర్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ బి.సత్యవాణి, కిలారి శ్రీనాథ్,పాతూరి నాని పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ చైర్మన్ కొప్పాక శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

● ఏలూరుటూటౌన్: బాలల గ్రంథాలయంలో గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు గ్రంథ పాలకురాలు ఎం.శోభ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.రత్నప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మహిళా గ్రంథాలయంలో విమలాదేవి పాఠశాల హెచ్ఎం సీహెచ్.శారద, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఈదుపల్లి సుశీల, ఉపాధ్యాయులు ఎస్.విజయలక్ష్మి, జాయింట్ సెక్రటరీ పద్మావతి పాల్గొన్నారు.

● దెందులూరు: గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పోతునూరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు బొడేటి మోహన్‌బాబు, టీడీపీ అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ అన్నారు. గ్రంథాలయ ముగింపు వేడుకలను గ్రంథాలయ పాలకుడు జి.రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

● పెదపాడు: విద్యార్థులు డిజిటల్ గ్రంథాలయాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్‌బాబు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

● కామవరపుకోట: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ముగింపును పురస్కరించుకుని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.గ్రంథాలయ శాఖ అధికారి తోట అరుణకుమార్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు టి.వి.ఎస్.రాజు, వంగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

ఏలూరుటూటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): అవకాశాలను యువత అందిపుచ్చుకుని ఉన్నతంగా రాణించాలని సెట్‌వల్ సీఈవో ప్రభాకర్ అన్నారు. లేడీస్ క్లబ్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ సింగవరపు జ్యోతి అధ్యక్షతన యువతకు ఉపాధి, ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై జిల్లా సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగి ఎంప్లాయ్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందాలన్నారు. యూనియన్ బ్యాంకు గ్రామీణ శిక్షణ సంస్థ ఫ్యాకల్టీ డి.శిరోమణి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, మగ్గం వర్కులకు శిక్షణ ఇస్తామన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న చైర్మన్ పోలిన

బహుళ పంటల విధానంతో మేలు

కామవరపుకోట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ తోటల్లో బహుళ పంటలను వేసి అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సాగిపాడు, తడికలపూడి గ్రామాల్లోని ఆయిల్ పామ్ తోటలను ఆయన సందర్శించి అవగాహన కల్పించారు.మండల ఉద్యాన శాఖ అధికారి ఎం.రత్నమాల, ఎస్.రామ్మోహన్, కె.నైజానిక్, సంతోష్ పాల్గొన్నారు.

● ద్వారకాతిరుమల: పామాయిల్ సాగులో అంతర పంటలు వేసుకుని రైతులు ఆర్థికంగా మరింతగా ఎదగాలని ద్వారకాతిరుమల సొసైటీ అధ్యక్షుడు పోలిన శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా ద్వారకాతిరుమల శ్రీవెంకటేశ్వర విశాల సహకార సంఘంలో గురువారం ఆయిల్ పాం రైతులకు అవగాహన కల్పించారు. నాబార్డ్ డీడీఎం టి.అనిల్‌కాంత్, ఏలూరు డీసీసీబీ డీపీడీఎంలు సాయికిరణ్, పరమేశ్, గోద్రేజ్ ఆయిల్ పాం ఫ్యాక్టరీ మేనేజర్ నవనీత్‌లు పాల్గొని రైతులకు పలు సూచనలిచ్చారు. పోలిన శ్రీనివాసరావు మాట్లాడుతూ సొసైటీల అభివృద్ధికి రైతులే కీలకమన్నారు. నేతలు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, ఏపూరి దాలయ్య, డివిఎస్ చౌదరి, జిజి కుంట సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమావేశం

కుక్కునూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కుక్కునూరు పంచాయతీలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులపై ప్రణాళికా సమావేశం జరిగింది. ఉపాధి పనుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. సీసీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, చెరువుల మరమ్మతులు, రైతుల పనులపై చర్చించారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఏలూరు రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అధికారంలోకి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కలెక్టరేట్ వద్ద ఏలూరు జిల్లా బిల్డింగు వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంస్థ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టింది. జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గత ప్రభుత్వం ఇచ్చిన మెమోలు రద్దు చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమణారావు మాట్లాడుతూ నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. జి.సాంబశివరావు, కె.కొండలరావు, సిరా అప్పారావు, ఎర్రమ చెట్టు సుబ్బారావు, పరసా శ్రీను, తడి సత్యనారాయణ, బాషా, టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

చెత్తకుప్పలో విలువైన మందులు

జంగారెడ్డిగూడెం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పేదల వైద్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే కొంతమంది వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజాధనం దుర్వినియోగమవుతోంది. గురువారం స్థానిక అశ్వారావుపేట రోడ్డులోని డాంగేనగర్ అర్బన్ పీహెచ్‌సీలోని గడువు ఉన్న విలువైన మందులు పారేశారు. ఈ పీహెచ్‌సీలో వైద్యులు, వైద్య సిబ్బంది అందరూ ఉన్నా మందులు చెదలు పట్టేసిన పట్టించుకోలేదు. దీంతో చెదలు పట్టిన అట్ట పెట్టెలతో పాటు గడువు తేదీ ముగియని మందులను కూడా పడేశారు. స్థానిక పేరంపేట రోడ్డులో ఉన్న అర్బన్ పీహెచ్‌సీలో కూడా ఇటీవల ఇలాగే విలువైన టాబ్లెట్లు బయట పడేశారు. ఈ ఘటనపై డాంగే నగర్ అర్బన్ పీహెచ్‌సీ ఇన్చార్జి డాక్టర్ సల్మాన్ ఖాన్‌ను వివరణ కోరగా పీహెచ్‌సీ భవనం వెనుక చెత్త పేరుకు పోవడంతో చెత్తను తొలగించామని పనికి వచ్చే మందు లేవీ పారవేయలేదన్నారు. అద్దె భవనం అంతా చెదలు పట్టడంతో భవన యజమాని ఇంటిని శుభ్రపరచడానికి చెత్తను తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.



ట్రై సైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే చంటి

స్వశక్తితో ఎదిగేవారికి సాయమందిస్తాం


ఏలూరు టూటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): స్వశక్తితో ఎగాలనేవారికి చేయుతనందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చంటి అన్నారు. ఎమ్మెల్యే చంటి సొంత నిధులతో పేదలకు తోపుడుబళ్లు, ట్రైసైకిళ్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ తమ కాళ్ల మీద తాము నిలబడాలనుకునేవారికి ఎల్లప్పుడూ సాయం చేసి ఆదుకుంటామన్నారు. ఎంపిక చేసిన ఏడుగురికి తోపుడుబళ్లు, ఒక కుట్టుమిషన్, ట్రైసైకిల్ పంపిణీ చేశారు. టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకటరత్నం, బెల్లంకొండ కిషోర్ పాల్గొన్నారు.

సీఆర్పీలకు నష్టం చేయొద్దు : జేఏసీ

ఏలూరు అర్బన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన స్కూల్ కాంప్లెక్స్‌ల పునర్వ్యవస్థీకరణతో క్లస్టర్లలో పనిచేస్తున్న సీఆర్పీ(క్లస్టర్ రీసోర్స్ పర్సన్)లకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ సమగ్రశిక్షా అభియాన్ జిల్లా ఏపీసీ కె.పంకజ్ కుమార్‌కు ఎస్ఎస్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) జిల్లా నాయకులు వినోద్, రాజ్యలక్ష్మి, దాసు, కేశవరావు గురువారం వినతిపత్రం అందజేశారు. కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్య డైరెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో చేసిన సూచనల ప్రకారం ప్రతి క్లస్టర్‌కు ఒక సీఆర్పీ ఉండాలన్న నిబంధనతో మండల పరిధిలో ప్రస్తుతం ఉన్న సీఆర్పీలను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడానికి ప్రతిపాదించడం వల్ల తీవ్రనష్టం జరుగుతుందన్నారు. దీనిపై స్పందించిన ఏపీసీ పంకజ్ కుమార్ వివరణ ఇస్తూ సీఆర్పీల బదిలీలపై ఉన్నతాధికారుల నుంచి ఇంత వరకు అధికారిక ఉత్తర్వులేవీ జారీకానందున, జిల్లాలో ఎటువంటి చర్యలు చేపట్టలేదని జేఏసీ నాయకులకు స్పష్టం చేశారు.రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే జిల్లాలో తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు పోలి పాడ్యమి

కామవరపుకోట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసంలోని అమావాస్య, మార్గశిర పాడ్యమి వచ్చే రోజున పోలి పాడ్యమి వస్తుందని, ఈ రోజున నీటిలో కార్తీక దీపాలను విడిచిపెడితే పుణ్యం లభిస్తుందని పురాణాలు తెలియచేస్తున్నట్టు స్థానిక లలితాశ్రీ పీఠం వ్యవస్థాపకులు సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు తెలియజేశారు. శుక్రవారం పోలి పాడ్యమి జరుపుకోవడం మంచిదన్నారు.



స్వమిత్వ గ్రామ సభ ఏర్పాటు

జీలుగుమిల్లి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ శాఖ ద్వారా స్వామిత్ర గ్రామ సభలు నిర్వహించి సమస్యల్ని పరిష్కరిస్తున్నట్టు ఎంపీడీవో నిఖిల్ మధుశరణ్ అన్నారు. బొత్తప్పగూడెంలో గురువారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. స్వమిత్వ ద్వారా ఇళ్ల ఇళ్ల స్థలాల విస్తీర్ణం సర్వే చేసి నమోదు చేయడం వాటిపై స్థానికుల్లో అభ్యంతరాలుంటే తెలపాలని కోరారు. సర్పంచ్ బోడిక భీమరాజు, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎల్.రవి, గ్రామస్థులు ఉన్నారు.

అసైన్మెంట్ భూములు ఫ్రీహోల్డ్ సరికాదు

టి.నరసాపురం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పేదల భూములు పెద్దలకు కట్టబెట్టేందుకే ప్రభుత్వం అసైన్మెంట్ భూములను ఫ్రీహోల్డ్ చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద గురువారం సీపీఎం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం కమిటీ సభ్యులు బరగడ కుమారి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి మాట్లాడుతూ అసైన్మెంట్ చట్టాన్ని ఫ్రీ హోల్డ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలన్నారు. సీపీఎం మండల నాయకులు గూడెల్లి వెంకట్రావు, మండల కార్యదర్శి మడకం సుధారాణి, శిరీష, బుద్ధుల గంగ భవాని, కాకి శర్మయ్య పాల్గొన్నారు.

గుండెనొప్పితో రైల్లోనే వృద్ధురాలి మృతి

ఏలూరు క్రైం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): రైల్లో ప్రయాణిస్తున్న ఓ వృద్ధురాలు గుండెనొప్పితో మరణించింది. రాజమహేంద్రవరానికి చెందిన వనమా లక్ష్మి(67) గురువారం రాత్రి తన బంధువులతో కలిసి విజయవాడ వెళ్తుండగా కొవ్వూరు సమీపంలో ఆమెకు గుండె నొప్పి వచ్చింది. మార్గమధ్యలో రైలు ఎక్కడా ఆగకపోవడంతో చివరకు ఏలూరులో ఆమెను కిందకు దించారు. రైల్వే వైద్యులు పరీక్షించి మరణించిందని నిర్ధారించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.



పాడి రైతులను ఆదుకుంటాం : చింతమనేని

పెదవేగి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పాడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పెదపాడు మండలానికి చెందిన 105 మంది రైతులకు పశు పోషణ అభివృద్ధికి సంబంధించి ప్రధానమంత్రి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఒక్కో రైతుకు రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.కోటి పదిలక్షలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా తొలి విడతగా పెదపాడు మండలంలోని రైతులకు ఎటువంటి హామీలేకుండా తక్కువ వడ్డీకి రూ.2 లక్షలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని, ఆర్థికంగా మరింత ఎదగాలని ప్రభాకర్ సూచించారు. పశు వైద్యులు డాక్టర్ వాణి, డాక్టర్ రామ్మోహన్, టీడీపీ నాయకులు యు.ఎస్.రామ్‌ప్రసాద్, గుత్తా అనిల్, బొప్పన సుధాకర్, ఎం.రవి, వై.వి.ఆర్.రాజు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు..

ఏలూరుటూటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):జిల్లాలో సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ వాహనాల కోసం సఫాయి, కర్మచారి, వృత్తిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.ముక్కంటి తెలిపారు. ఈ పథకంలో 31 లక్షల విలువైన వాహనాన్ని 45 శాతం సబ్సిడీతో అందిస్తామన్నారు. ఒక వాహనానికి ఐదుగురు గ్రూపు సభ్యులుగా ఏర్పడి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 27వ తేదీ లోపు ఎస్సీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 98498 42059, 97013 55337 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



కతారి సత్యం విగ్రహం ఆవిష్కరిస్తున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యే కతారి సత్యం విగ్రహావిష్కరణ

ఏలూరు రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): దివంగత గుడివాడ మాజీ ఎమ్మెల్యే కతారి సత్యనారాయణ (సత్యం) 25వ వర్ధంతిని పురస్కరించుకుని ఏలూరు జడ్పీ కార్యాలయం సెంటర్‌లో విగ్రహాన్ని ప్రారంభించారు. ఆయన కుమారుడు కతారి రామ్‌కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సభలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంకటశరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కతారి సత్యనారాయణ యాదవులకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. కతారి సత్యనారాయణ కుమారుడు రామ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన తండ్రి కతారి సత్యనారాయణ ఎమ్మెల్యేగా బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఏలూరు జిల్లా యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన, అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, కతారి సత్యనారాయణ కుమార్తె నాగకుమారి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు కె.భాను ప్రసాద్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

పవర్‌పేట రైల్వే గేటు ఓపెన్

ఏలూరు క్రైం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి) : ఏలూరు పవర్‌పేట రైల్వే గేటును గురువారం రాత్రి నుంచి ఓపెన్ చేశారు. రైల్వే పట్టాల మరమత్తుల నేపథ్యంలో పది రోజుల క్రితం ఏలూరు పవర్‌పేట రైల్వే గేటును మూసివేశారు. పది రోజుల పాటు రైలు పట్టాలు, వివిధ ట్రాక్ పనులను కొనసాగించారు. పనులు పూర్తి అవ్వడంతో గురువారం రాత్రి రైల్వే గేటు తెరిచారు.

కష్టపడి ఎదుగుదలకు కృషి చేయాలి



ఏలూరు క్రైం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): భవిష్య త్తులో విద్యార్థులు కష్టపడి జీవితంలో ఎదుగుదలకు ప్ర యత్నం చేయాలని జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప శివ కిషోర్ అన్నారు. బాలల వారోత్సవాలను పురస్కరించుకుని గురు వారం బాలల సంక్షేమ సంరక్షణ, వీధి బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏలూరు శనివారపుపేట ప్రభుత్వ బా లుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ కిషోర్ హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహంలో చదువుకుంటున్న 51 మంది విద్యార్థులు ఎంతో క్రమ శిక్షణతో మార్చ్ ఫాస్ట్ చేశార న్నారు. బాహ్య ప్రపంచంలో మంచి నడవడికతో ఉండే లాగ క్రమ శిక్షణ ఉండాలన్నారు. త్రి టౌన్ సీఐ కోటేశ్వ రరావు, బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ పి.శ్రీవల్లి, డాక్టర్ కిషోర్, అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, డీపీవో జ్యోతి, జేజే కమిటీ మెంబర్ పద్మ పాల్గొన్నారు.

కొవ్వలిలో పశు వైద్యశాల పరిశీలన

దెందులూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): పాడిరైతుల వద్దకే పశువైద్య శాఖల అధికారులు వెళ్లి మండలంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించాలని దెందులూరు మండల పశువైద్య శాఖ అధికారి హరికృష్ణకు ఏలూరు జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ బి.ప్రసాదరావు సూచించారు. గురువారం దెందులూరు మండలం కొవ్వలిలోని మండల పశువైద్యశాలను జేడీ తనిఖీ చేసి హరికృష్ణకు పలు సూచనలు చేశారు.

అనారోగ్యంతో వీఆర్ఏ మృతి

దెందులూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): శ్రీరామవరం గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ) చోడ వరపు ఏసుబాబు(52) అనారోగ్యంతో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయన పార్థీవ దేహానికి టీడీపీ దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మోత్కూరి నానిబాబు, తహసీల్దార్ బత్తుల సుమతి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున రూ.25 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్.ఐ. ఆదిత్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఇది రైతు ప్రభుత్వం : పుట్టా

ఏలూరుటూటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకంలో ఒక్కో రైతుకు రూ.20వేలు ఇస్తున్నామని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రైతులకు పెట్టుబడిసాయం అందించామన్నారు. పొగాకు, పామాయిల్, కోకో, రైతుల సమస్యలు పరిష్కరించామన్నారు. కొల్లేరు ఆక్వా రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించామన్నారు.

కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ

కామవరపుకోట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): స్థానిక మండలపరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని గ్రేడ్-1 కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. గ్రామాల్లో ఆదాయం పెంపుదలకు చర్యలు, మంచినీటి సౌకర్యాలు, పారిశుధ్యం ప్రగతి తదితర అంశాలపై శిక్షణను ఇచ్చారు. క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌లుగా రూపొందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.డిప్యూటీ ఎంపీడీవో ఎం.సరళ కుమారి, పరిపాలనాధికారి ఎస్.ఎన్.బి.సత్యవేణి పాల్గొన్నారు.

భారీగా బెల్లపు ఊట ధ్వంసం

కుక్కునూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెలేరు గ్రామ శివారులో సారా తయారీ కోసం ఉంచిన బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు కుక్కునూరు ఎస్.ఐ. రాజారెడ్డి తెలిపారు. ఈ దాడిలో సారా తయారీకి ఉపయోగించే పాత్రలను ధ్వంసం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే సారా తయారీని అరికట్టడానికి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్.ఐ. కోరారు. ఎలాంటి సమాచారమున్నా టోల్‌ఫ్రీ నెంబర్ 112కు డైల్ చేసి చెబితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

లింగపాలెం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చింతలపూడి సబ్‌యూనిట్ ఆఫీసర్ ఎస్ఏ ప్రసాద్ అన్నారు. మండలంలోని ధర్మాజీగూడెం పీహెచ్‌సీ పరిధిలోని కలరాయనగూడెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముందన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. ఫ్రైడే-డ్రైడే గురించి వివరించారు. గ్రామాలలో పర్యటించి వ్యాధులపై సర్వే నిర్వహించాలని తెలిపారు. సుజాత, సుహాసిని పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై చర్యలు

జంగారెడ్డిగూడెం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎంవి.సుభాష్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ. ఎన్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో హిజ్రాలకు అవగాహన కల్పించారు. శుభకార్యాలకు, దుకాణాల వద్దకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేసి, అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భిక్షాటన వైపు కాకుండా ఉద్యోగాలు, వ్యాపారాలపై దృష్టి సారించి సమాజంలో మంచి పేరు సంపాదించాలని సీఐ సూచించారు.

నాణ్యమైన వసతులు కల్పించండి

పెదపాడు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన వసతులు అందించాలని, అలాగే విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఎస్టీ కమిషన్ మెంబరు కాకి లక్ష్మి అన్నారు. వట్లూరులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎస్టీ కమిషన్ మెంబరు లక్ష్మి గురువారం సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, ఇతర వసతులు పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న కానిస్టేబుల్ చైతన్య

క్యాన్సర్ బాధితురాలికి రక్తదానం

ఏలూరు క్రైం, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏలూరు ఆశ్రం ఆసుపత్రి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒక మహిళకు ఏలూరు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ కానిస్టేబుల్ చైతన్య రక్తదానం చేసి ఆదుకున్నారు. కానిస్టేబుల్ చైతన్య ఇప్పటి వరకు 16 సార్లు రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న ఒక క్యాన్సర్ రోగికి రక్తం అవసరం కాగా ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ చైతన్య వెంటనే స్పందించి రక్తదానం చేశారు. కానిస్టేబుల్ చైతన్యను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎంపీడీవో

కలిదిండి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రహదారులపై చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఇన్‌చార్జి ఎంపీడీవో మురళీమోహన్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరుచేసి సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలన్నారు. గ్రామాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచాలి, తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మారుతిప్రసాద్, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడులు

ముదినేపల్లి, నవంబరు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని గురజ గ్రామంలో వున్న గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం అయ్యప్ప మాలధారులకు ఇరుముడుల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో పూజలు జరిపిన అనంతరం అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు శబరిమలై తరలి వెళ్లారు. ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ ఇరుముడుల కార్యక్రమంలో పాల్గొని శబరిమలైలో మాలధారణం పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.

పేదలకు భరోసాగా సీఎం సహాయనిధి : మంత్రి



చెక్కు అందజేస్తున్న మంత్రి పార్థసారథి

చాట్రాయి/నూజివీడు టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పేదలకు భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన ఎన్. సత్యనారాయణకు గురువారం రూ.3 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును నూజివీడులో అందజేశారు. ప్రాణాపాయ స్థితిలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి లబ్ధిదారు కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా నూజివీడులో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు కృషి'



భవన మరమ్మతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కామినేని

కైకలూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. గురువారం భుజబలపట్నం జడ్పీ హైస్కూల్లో రూ.15లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో భవన మరమ్మతుల పనులను ప్రారంభించి మాట్లాడారు. భవన మరమ్మ తుల కోసం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు ముదునూరి సీతారామరాజు సొంతంగా ఖర్చు చేసి పనులు నిర్వహిస్తున్నారన్నారు. డీసీ చైర్మన్ పొత్తూరి వాసురాజు, కలిదిండి మండల టీడీపీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, జనసేన నాయకులు నల్లగోపుల చలపతి, బీజేపీ నాయకులు పేరిచర్ల ప్రసాదరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కైకలూరు మండల అధ్యక్షుడిపై కేసు నమోదు

కైకలూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): వైసీపీ కైకలూరు మండల అధ్యక్షుడు సింగంశెట్టి రాంబాబు(రాము)పై కైకలూరుటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో ఇరువర్గాలకు విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడంతో కేసు నమోదు చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు గురువారం టౌన్ పోలీసుస్టేషన్‌కు చేరుకుని పోలీసులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా కేసులు పెడుతున్నారని విమర్శలు చేశారు.

వనసమారాధన కమిటీ ఆహ్వానంతోనే ఎమ్మెల్యే హాజరు

కైకలూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కాపు వనసమారాధనకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పాల్గొనడంపై సోషల్‌మీడియాలో అభ్యంతకరమైన పోస్టులు పెట్టడాన్ని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు తీవ్రస్థాయిలో గురువారం ఖండించారు. కైకలూరులో ఆయన మాట్లాడుతూ కైకలూరులో జరిగిన కాపు వనసమారాధనకు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ను ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానకమిటీ విజ్ఞప్తి మేరకే హాజరయ్యారన్నారు. ఎమ్మెల్యే హాజరు కావడం వల్లే కాపు కల్యాణ మండపానికి 50 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తానని దాని నిర్మాణ ఖర్చులో 50శాతం ఖర్చుకు దాతను ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్యేపై వైసీపీకి చెందిన సింగంశెట్టి రాము సోషల్‌మీడియా వేదికగా అభ్యంతకరమైనటువంటి పోస్టులు పెట్టడం దారుణమన్నారు. వనసమారాధన కమిటీ సభ్యులు జి.శ్రీనివాసరావు, ఏవీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్లలో చోరీలు..దొంగలు అరెస్ట్

రూ. 15 లక్షలు విలువైన బంగారం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం క్రైం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : బస్టాండ్‌లే టార్గెట్‌గా చేసుకుని బస్సు ఎక్కే వారి నుంచి నగదు, బంగారం దోచుకుంటున్న ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్లు పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరం టిడ్కో కాలనీకి చెందిన కణితి ఆంజనేయప్రసాద్ ఒక బంగారం తయారీదారుడి వద్ద గుమస్తాగా పని చేస్తున్నాడు. అయితే ఈ నెల 17వ తేదీన నరసాపురంలో ఉన్న ఒక బంగారం దుకాణానికి వడ్డాణం (125 గ్రాములు), ఆరు లాకెట్లు (10 గ్రాములు) వాటి విలువ రూ. 15 లక్షలు తీసుకుని వెళ్ళేందుకు భీమవరం బస్టాండ్‌కు వెళ్ళాడు. అక్కడ బస్సు ఎక్కే సమయంలో అతను జేబులో ఉన్న వడ్డాణం, లాకెట్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేయడంతో వెంటనే చూసుకుని భీమవరం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ నాగరాజు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇద్దరు వ్యక్తులు బంగారాన్ని దొంగిలించినట్లుగా గుర్తించారు. ఏలూరు జిల్లా నూజివీడు కొత్తపేటకు చెందిన బంక్రు కుమార్, నూజివీడు అజరాయిపేటకు చెందిన మలుగుమాటి సుభాష్ అనే ఇద్దరు దొంగిలించినట్లుగా నిర్ధారించుకున్నారు. వెంటనే వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 125 గ్రాముల బంగారు వడ్డాణం, 10 గ్రాముల లాక్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 48 గంటల్లో కేసును ఛేదించి బంగారాన్ని రికవరీ చేసిన సీఐ నాగరాజు, ఎస్ఐ మోహన్ వంశీ, హెడ్ కానిస్టేబుల్ ఏహోసువా, కానిస్టేబుళ్ళు రామకృష్ణ, శ్రీనులను ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వి.భీమారావు (అడ్మిన్), స్పెషల్ బ్రాంచ్ సీఐ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

యూటీఎఫ్ మండల కౌన్సిల్ నూతన కార్యవర్గం

ఆగిరిపల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి):ఆగిరిపల్లి యూటీఎఫ్ మండల కౌన్సిల్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆగిరిపల్లి యూటీఎఫ్ భవనంలో మండల కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జి.రామచంద్రన్, కె.అజరయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా పంతగానే వీరకోటి, బి.అనురాధ వ్యవహరించారు. సీపీఎం ప్రముఖులు పాతూరి రవి, సీపీఎం నాయకలు సత్తు కోటేశ్వరరావు, సీఐటీయూ నాయకులు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఫర్నిచర్ దగ్ధం

ముదినేపల్లి, నవంబరు 20 (ఆంధ్ర జ్యోతి) : ముదినేపల్లిలోని అంబేడ్కర్ కాలనీలో గురువారం సాయంత్రం గంధపూడి చిన్ని గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇంటిలోని ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. ఇంటిలోని ఎలక్ట్రానిక్ పరికరాలు, టీవీ, ఇతర ఫర్నిచర్ మంటల్లో కాలి బూడిద అయ్యాయి. లక్ష రూపాయలకుపైగా నష్టం వాటిల్లింది. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శీలం రామకృష్ణ, రాష్ట్ర ముదిరాజ్ సంఘ కార్యదర్శి కోమటి విష్ణువర్ధన్, గౌడ సంక్షేమ సంఘం నాయకులు బత్తిన కిషోర్, రాచూరి కుమార్ తదితరులు చిన్నిని పరామర్శించి నగదు సాయం అందజేశారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250
నెక్ కోడి గుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.475	



కైకలూరులో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కూటమి నేతలు



ముదినేపల్లి లైబ్రరీలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ కైకమ్మ, నాయకులు



ముసునూరు మండలం గోపవరంలో విజేతలకు బహుమతులు అందజేసిన ఉపాధ్యాయులు

ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

» పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

కైకలూరు/ముదినేపల్లి/మండవల్లి/కలిదిండి,నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. కైకలూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కూటమి నేతలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకట రాంప్రసాద్, సాహితిమిత్రులు చింతపల్లి వెంకట నారాయణ, తెలుగు మహిళా నాయకురాలు పోలవరపు లక్ష్మీరాణి, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కేకే బాబు, పి.రాధాకృష్ణ, వీరాబత్తిన సుధా, న్యాయవాది రుద్రపాక రత్నకరావు, గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందినేపల్లి మండలం ముదినేపల్లి శాఖ గ్రంథాలయంలో పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సర్పంచ్ నమ్మగడ్డ కైకమ్మ, బీజేపీ జిల్లా కో -కన్వీనర్ కోటప్రోలు కృష్ణారావు, ఉపసర్పంచ్ ఈడే సుధాకర్ బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయాధికారిణి ఎం. శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హైస్కూలు ప్రిన్సిపాల్ కొత్తూరు వెంకట సుబ్బారావు, అధ్యాపకులు పాల్గొన్నారు. మండవల్లి మండలం మండవల్లి గ్రంథాలయంలో మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, కార్యదర్శి కొండలు, గ్రంథాలయాధికారి పర్వీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కలిదిండి మండలం కలిదిండి శాఖ గ్రంథాలయంలో గురువారం తహసీల్దార్ రామకృష్ణ, ఎంఈవో అనిశెట్టి శ్రీనివాస్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రంథాలయంలో జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు చదివి కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన ముగ్గురు కానిస్టేబుళ్లను ఘనంగా సత్కరించారు. మాజీ జడ్పీటీసీ నున్న రమాదేవి, గ్రంథాలయాధికారి జె.రమేష్‌బాబు, వీఆర్వో ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూజివీడు నియోజకవర్గంలో..

నూజివీడు టౌన్/ముసునూరు/చాట్రాయి/ఆగిరిపల్లి:జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా నూజివీడు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో నూజివీడు శ్రీశారద విద్యాసంస్థల విద్యార్థులు విజేతలుగా నిలిచారని విద్యాసంస్థల చైర్మన్ శంకరరావు తెలి పారు. ఈపోటీలలో ఎస్‌కే రస్మిన్ మొదటి స్థానంలో నిలవగా ముత్యాలసాయి సంజన రెండో స్థానంలోనూ, ఉమ్మ యస్వితారెడ్డి, జి.అనూష తృతీయ స్థానంలోనూ నిలిచారన్నారు. ముసునూరు మండలంలో గ్రంథాలయ అధికారి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయాలను స్థాపించిన అయ్యంకి వెంకట రమణయ్య, డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాలకు ఉపాధ్యాయుడు కొప్పుల బాబూరావు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు జి.రజిని, ఎస్.విద్య, టి.ప్రసాద్, జి.రవికుమార్ పాల్గొన్నారు. చాట్రాయి మండలం చనుబండ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడారు. ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు రత్తయ్య, శ్రీనివాసరావు, మహిళా పోలీస్ విజయలక్ష్మి, గ్రంథాలయ అధికారి శ్రీకాంత్, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రంథాలయంలో అధికారి ఈజీఎస్‌వీ కుమార్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఎంఈవో2 కొవ్వలి ఆనంద్‌కుమార్, టీడీపీ నాయకులు విక్టర్‌బాబు, జడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పుష్పలత, దప్పుల సీతారామస్వామి, జయరాజు, గ్రంథాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

షష్ఠి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం



గంగా శ్రీదేవి

ముదినేపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సింగరాయపాలెం- చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న వార్షిక షష్ఠి కల్యాణ మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి తెలిపారు. పదమూడు రోజులపాటు జరుగనున్న ఈ మహోత్సవాలకు మూడు లక్షలకుపైగా భక్తులు వస్తారన్న అంచనాతో చేస్తున్న ఏర్పాట్లను గురువారం ఆమె దేవస్థానం కార్యాలయంలో ఆంధ్రజ్యోతి ప్రతినిధికి వివరించారు. పుట్టలో పాలుపోయటం ప్రారంభం రోజైన ఈనెల 26న సుమారు 40 వేల మంది భక్తులు వస్తారన్నది అంచనా అని తెలిపారు. ఇటీవల పలు దేవస్థానాల వద్ద జరిగిన తొక్కిసలాట సంఘటనల దృష్ట్యా షష్ఠి ఉత్సవాల్లో భక్తుల మధ్య తొక్కిసలాట లేకుండా పటిష్టమైన క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశామని తెలిపారు.

రైతులు మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలి

చాట్రాయి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ భద్రు కోరారు. పోలవరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసీల్దార్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. పీఏసీఎస్ అధ్యక్షుడు యర్రా ప్రసాదరావు మాట్లాడుతూ ధాన్యం కాటా వేసిన 24 గంటల్లోనే సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అవుతుందని, కూటమి పాలనలో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు.

ఇదేం న్యాయం !

(5వ పేజీ తరువాయి)

గోప్యంగా ఉంచడం కొసమెరుపు.

ఆ పదిమంది సేఫ్..

నిధులు దుర్వినియోగంలో ఏలూరు డిపోలో పనిచేసిన అధికారులపై విచారణలు లేవు. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొన్న 14 మందిలో 10 మంది దాదాపుగా రూ.50 లక్షల వరకు స్వాహా చేసిన మొత్తాలను తలో 5,10, 12 లక్షల చొప్పున ఆర్టీసీ బంకు అక్కౌంట్‌లో ఇటీవల జమ చేసినట్టు చెబుతున్నారు. ఇలా కట్టిన వారిలో కార్గో, డిపోల్లో పనిచేసిన డివిజన్ స్థాయి అధికారులు ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉండగా సస్పెండైన నలుగురిలో ఒకరే ఎక్కువ మొత్తాలను పక్కదారి పట్టించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ విజిలెన్స్ అధికారులు విచారణలో ఎవరెంత అవినీతికి పాల్పడ్డారు? తప్పు చేసిందెవరో..? తేల్చకుండానే కేసును క్లోజ్ చేసే దిశగా పావులు కదుపుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఆర్టీసీ డిపో ముందు నేడు ధర్నా

ఉద్యోగులను బలి పశువులను చేస్తూ సస్పెండ్ చేయడంపై నిరసన గళమెత్తేందుకు ఆర్టీసీ సంఘాలు జేఏసీగా ఏర్పడి శుక్రవారం డిపో ముందు ఆందోళన చేయాలని నిర్ణయించాయి. ఇందులో దళిత సంఘాల నేతలు పెద్ద ఎత్తున ఉద్యమించే దిశగా అడుగులు వేస్తున్నారు.

ఉచిత వైద్యసేవకు సొమ్ములు వసూళ్లు

(5వ పేజీ తరువాయి)

వాపసు ఇచ్చేయడంతో నిబంధనల ఉల్లంఘన జరగలేదని ప్రకటించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద నమోదైన ప్రతీ నెట్‌వర్క్ ఆసుపత్రిలో నగదు రహిత ఉచిత వైద్యసేవలు అందరికీ అర్థమయ్యేలా ఫ్లెక్సీ బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. రోగి డిశ్చార్జి అయిన తర్వాత మందులు, రవాణా చార్జీలు ఇవ్వాల్సిందేనన్నారు. వైద్యసేవలు, చికిత్సలు నిరాకరణ, డబ్బుల వసూలు, తదితర సమస్యలు తలెత్తితే నేరుగా రోగులనే విచారిస్తామన్నారు. ఇక మీదట తాను నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని వెల్లడించారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ అమృతం, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్‌సతీష్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

రూ.216 కోట్లు

(5వ పేజీ తరువాయి)

బ్యాంకులకు చెందిన బ్రాంచిల్లో వినియోగంలో లేని ఆరు లక్షల 50 వేల 409 అకౌంట్లలో రూ.110 కోట్లు వరకు ఉంటుంది. వీటిని దాదాపు పదేళ్ల నుంచి వినియోగించడం లేదు. గత నెల నుంచి బ్యాంకు ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతాల్లో నిలిచిపోయిన సొమ్ముల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు రూ.మూడు కోట్ల వరకు ఖాతాదారులకు తిరిగి చెల్లించినట్టు ఏలూరు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డి.నీలాద్రి 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ప్రస్తుతం బ్యాంకు ఖాతాల్లో నిలిచిపోయిన సొమ్ములు తీసుకోవడానికి ఏఏ ధ్రువపత్రాలు అందజేసి తీసుకోవాలో ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్నారు. బ్యాంకు ఖాతాదారుడు చనిపోయి లావాదేవీలు నిలిచిపోతే ఆ సొమ్ము నామినీకి అందజేస్తారు. ఒకవేళ నామినీ లేని పక్షంలో కుటుంబ ధ్రువ పత్రం(ఫ్యామిలీ సర్టిఫికేట్) అందజేసి ఆ సొమ్ములను తిరిగి తీసుకునే అవకాశం కల్పించారు.

'నూజివీడు' నుంచి మాక్ అసెంబ్లీకి విద్యార్థి గోపి నాగచైతన్య



ముసునూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ దినోవత్సవం సందర్భంగా ఈనెల 26న అమరావతిలో నిర్వహించే మాక్ అసెంబ్లీకి నూజివీడు నియోజకవర్గం నుంచి గోపవరం జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థి బొట్ల గోపినాగచైతన్య ఎంపికయ్యాడు. విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని అనేక మంది రాజకీయ నాయకులు రాణిం చారని అటువంటి స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపేం దుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యాక్రమాన్ని విద్యాశాఖ అధ్వర్యంలో శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో గోపవరానికి చెందిన బొట్ల వెంకటసత్య శ్రీనివాసరావు, పద్మావతి దంపతుల కుమారుడు గోపి నాగ చైతన్య ఎంపికైయ్యాడు. పాఠశాల హెచ్‌ఎం ఎల్.వి.వి నాగేంద్రరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడతా..

ఈ సదర్భంగా విద్యార్థి మాట్లాడుతూ మాక్ అసెంబ్లీకి ఎంపిక కావడం సంతోషంగా ఉందని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రణాళికలపై మాట్లాడతానన్నాడు. అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్నం దున ఈ భూముల్లో పారిశ్రామిక పార్కులుగా అభివృద్ధి చేస్తే, ఉద్యోగాల కల్పన సాధ్యమ వుతుందని, వర్షాకాలంలో వృధాగా పోతున్న నీటిని చెరువులకు మళ్లిస్తే సాగు, తాగునీరుతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నాడు.



ముదినేపల్లిలో టీచర్ల సెలవు దరఖాస్తుల సంపుటిలను ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

టీచర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

ముదినేపల్లి,నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఏపీ టీచర్స్ ఫెడరేషన్ కార్యాచరణ రూపొందిస్తుందని ఫెడరేషన్ జిల్లా శాఖ కార్యదర్శి బేతాళ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం ఏపీటీఎఫ్ ముదినేపల్లి మండల శాఖ అధ్యక్షుడు ఎ.కృపాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయలకు సెలవు దరఖాస్తుల సంపుటిలను ఆయన ఆవిష్కరించారు. మెగా డీఎస్సీలో పోస్టులు పొందిన ఉపాధ్యాయులకు త్వరలో ట్రెజరీ, సర్వీస్ రిజిష్టర్లు, ఆన్‌లైన్ వర్క్‌బుక్‌లు అందజేస్తామని, క్లస్టర్ల పరిధిలోని టీచర్లకు ఏపీటీఎఫ్ నాయకులు అందుబాటులో ఉంటారన్నారు. పెండింగు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.వెంకటరత్నం, నాయకులు నారాయణదాసు, చక్రధర్, రామరాజు, సుబ్రహ్మణ్యం, విజయకుమారి, విజయ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

» రూ.5 లక్షల ఆస్తి నష్టం



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపకశాఖ అధికారులు

కైకలూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆక్వా ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరిగి రూ.5 లక్షలు ఆస్తినష్టం సంబవించింది. గురువారం ఆటపాకలోని సూపర్ ఆక్వాస్టోర్‌లో నూతనంగా ఆక్వా ల్యాబ్ నిర్మాణాన్ని కంటైనర్ బాక్సుల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ తరుణంలో వెల్డింగ్ పనులు నిర్వహిస్తుండగా మంటలు వ్యాపించాయి. కంటైనర్ లోపల దట్టంగా పొగ వ్యాపించి మంటలు చెలరేగాయి. కైకలూరు అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు.

రహదారి నిర్మాణం చేపట్టాలని సీపీఐ నిరసన



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

నూజివీడు టౌన్, నవంబరు 20, (ఆంధ్రజ్యోతి): నూజివీడు మండలం తుక్కులూరు గ్రామ శివారు దంతులవారిగూడెం ప్రజలకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో గ్రామస్థులు నిరసన తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో చెన్న రాఘవేంద్రనాథ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ మాట్లాడుతూ నూజివీడుకు కూత వేటు దూరంలో ఉన్న దంతులవారిగూడెం ప్రజలకు కనీస సౌకర్యాలైన రోడ్డు, డ్రైనేజీ వీధి లైట్లు లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించిన స్థానిక నాయకులు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్కడి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని నూజివీడు ఎంపీడీవో హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. సీపీఐ నాయకులు ఆకునూరి విఘ్నేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొండచిలువ సంచారం



మామిడి పరిశోధన కేంద్రం సమీపంలో కొండ చిలువ

నూజివీడు టౌన్, నవంబరు 20, (ఆంధ్రజ్యోతి) : నూజివీడు పట్టణంలోని మామిడి పరిశోధన కేంద్రం సమీపంలో రహదారిపైకి కొండవ చిలువ రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. సహజంగా అటవీ ప్రాంతాల్లో కొండ చిలువల సంచారం ఎక్కువగా ఉంటుండగా పట్టణ ప్రాంతంలోని మామిడి పరిశోధన కేంద్రం సమీపంలో రహదారిపైకి వచ్చినట్టు స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని నూజివీడు అటవీశాఖ అధికారులకు తెలుపుగా కొండ చిలువను అదుపులోకి తీసుకుని దానిని సురక్షితంగా అటవీ ప్రాంతంలో వదలనున్నట్టు తెలిపారు.



గోపవరంలో శుభ్రం చేయిస్తున్న గణేష్

టీడీపీ నేత సహకారంతో జంగిల్ క్లియరెన్స్

ముసునూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపవరం ఎస్సీ కాలనీలో ఉన్న మంచినీటి సరఫరా ట్యాంకు, అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలలో చిట్టడవులను తలిపించేలా జంగిల్‌తోపాటు చెత్త చెదారం పేరుకుపోవడంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నప్పటికీ పట్టించుకోలేదు. గురువారం కాలనీ వాసులు సమస్యను గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఉప్పలపాటి గణేష్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ఎక్స్‌కవేటర్ సాయంతో మంచినీటి నీటి ట్యాంక్, అంగన్‌వాడీ పరిసరాల్లో ఉన్న జంగిల్, చెత్తాచెదారాన్ని తొలగించి, శుభ్రం చేయించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధితో పాటు ప్రజల సమస్య పరిష్కారానికి సహాయ సహకారాలను అందిస్తున్న గణేష్ పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



మట్టగుంట-పెదలంక రోడ్డుకు మరమ్మతులు

స్వచ్ఛందంగా రహదారులకు మరమ్మతులు

కలిదిండి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ ప్రభావంతో మట్టగుంట -పెదలంక రహదారి, పెదలంక-పెదపుట్ల పూడి రహదారి ధ్వంసమవ్వడంతో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వరరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, రైతులు స్వచ్ఛందంగా రహదారుల మరమ్మతులు గురువారం చేపట్టారు. ఎక్స్‌వేటర్‌తో రహదారులపై గోతులను చదును చేసి మెటల్‌తో పూడ్చుతున్నారు. పెదలంకలో ఈనెల 26న జరిగే సుబ్రహ్మ ణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవానికి విచ్చేసే భక్తుల రాకపోకలకు అంతరాయం కలుగకుండా మట్టగుంట నుంచి పెదపుట్లపూడి వంతెన వరకు సుమారు ఏడు కిలోమీటర్ల మేర రహదారులు మరమ్మతులు చేస్తున్నామని రైతులు తెలిపారు.



సత్యసాయి కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

చనుబండలో సత్యసాయి శత కీర్తనలు

చాట్రాయి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయి శత జయంత్యుత్సవాల సందర్భంగా చనుబండ కోదండరామాలయంలో బుధవారం రాత్రి సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో వంద కీర్తనలు ఆలపించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ 'అందరిని ప్రేమించు అందరిని సేవించు' అని బోధించిన సత్యసాయి విశ్వప్రేమకు ప్రతిరూపం అన్నారు. ఆయన బోధించిన సిద్ధాంతాలు విశ్వ మానవాళికి ఎప్పటికీ అనుసరణీయం అన్నారు.

ముగ్గురు బైక్ దొంగల అరెస్ట్

మండవల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలో మోటారు సైకిళ్ల దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని సీఐ రవికుమార్ తెలిపారు. పల్నాడు జిల్లా బొల్లపల్లి మండలం గంగుపల్లి తండాకు చెందిన రామవత్ దుర్గాప్రసాద్‌నాయక్, మైనర్ బాలుడు, సీతారామపురం తండాకు చెందిన బానావత్ తులసీబాబు నాయక్ మోటారు సైకిళ్లను చోరీ చేస్తున్నారు. మండవల్లి లోకుముడి, మణుగులూరు గ్రామాల్లో బైక్‌లు చోరీ చేయగా ఎస్ఐ రామచంద్రరావు చాకచక్యంగా నిందితులను కొవ్వాడలంక వద్ద అరెస్టు చేశారని తెలిపారు. నిందితుల వద్ద నుంచి ఐదు బైక్‌లు, రూ.7లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

కైకలూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తున్నారని మహిళ కైకలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ వి.రాంబాబు తెలిపిన వివరాలివి.. కైకలూరు మండలం వరహాపట్నం గ్రామానికి చెందిన సీహెచ్ భువనతేజకు ఏడేళ్ల క్రితం కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామానికి చెందిన ఎం.రాజేష్‌కు వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. గత కొంతకాలంగా భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, పెద్దల సమక్షంలో పెట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆమె గురువారం కైకలూరు రూరల్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.